Published from Kakinada

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

లోపలి పేజీలో

కాకినాడ KAKINADA | సంపుటి:01 | సంచిక130 | ఆదివారం | జూన్ 01, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-

Vol.No.01 | Issue No.130 | Sunday | 01 June 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# రేషన్ వద్దనుకుంటే డీబీటీ పద్ధతిలో డబ్బులు

-మాది పేదల కోసం పనిచేసే ప్రభుత్వం
-ఏడాదికి రూ.34 వేల కోట్లు పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే
-3 గ్యాస్ సిలిండర్ల డబ్బులు అకౌంట్లో జమ చేస్తాం
-జూన్‌లో అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభం
-నరేగా పనులు పూర్తి చేసి గ్రామాల్లో వెలుగులు నింపుతాం
-ఏపీలో సీబీఎన్ ఉన్నాడు...పెట్టుబడులతో రమ్మని పారిశ్రామికవేత్తలకు భరోసా ఇచ్చా
-ప్రతినెలా 1వ తేదీ నుంచి 15 వరకు దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ దివ్యాంగులు, వృద్ధులకు ఇంటివద్దే అందజేత
-గత పాలకులు స్కీముల పేరుతో స్కాములు చేశారు
-ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ముమ్మిడివరం నియోజకవర్గం, చెయ్యేరులో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న సీఎంఉపాధి హామీ శ్రామికులతో ముచ్చటించిన ముఖ్యమంత్రి




ప్రజాభూమిప్రతినిధి,ముమ్మిడివరం:-
అధికారం చేపట్టిన 11 నెలల్లోనే కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలకు సంక్షేమం అందిస్తున్నామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. దేశంలోనే ఏడాదికి రూ.34 వేల కోట్లు పింఛన్లకు ఖర్చు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే అని, భగవంతుడు కనికరిస్తే భవిష్యత్‌లో పెన్షన్లు పెంచుతామని చెప్పారు. అవినీతి లేని వ్యవస్థకు శ్రీకారం చుట్టామన్నారు. గత పాలకులు స్కీముల పేరుతో స్కాములు చేశారని, రాజకీయ ముసుగులో నేరాలు-ఘోరాలకు పాల్పడ్డారని అన్నారు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు.

మిగతా 2లో

# పేదలకు నిత్యావసరాలు అందించడమే లక్ష్యం



**జూన్ 1 నుంచి పేదలకు రేషన్ దుకాణాల్లోనే నిత్యావసరాలు**
**ప్రతినెలా 1 నుంచి 15 వరకు సరుకుల పంపిణీ**
**ఉదయం 8-12, సాయంత్రం 4-8 వరకు షాపులు తెరిచే ఉంటాయి**
**దివ్యాంగులు, వృద్ధులకు ఇంటివద్దకే రేషన్ అందించే సౌకర్యం**
**గత ప్రభుత్వ ఇంటింటి రేషన్ విధానంపై పవన్ విమర్శలు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
రాష్ట్రంలోని పేద కుటుంబాలకు జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారానే నిత్యావసర సరుకులను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఇకపై ప్రతినెలా ఒకటో తేదీ నుంచి పదిహేనో తేదీ వరకు చౌక ధరల దుకాణాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. ఈ దుకాణాలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉంటాయని పవన్ వివరించారు.

మిగతా 2లో

ప్రతీ పేద కుటుంబానికి జూన్ 1 నుంచి చౌకధరల దుకాణాల ద్వారా నిత్యావసర సరకులు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఇకపై ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీల్లో ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు.

# మేం ఇలా చేసి ఉంటే 3 నెలలకే చంద్రబాబు జైల్లో ఉండేవారు



- ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే కాకాణి అక్రమ అరెస్టు
- పెనాల్టీతో పోయే కేసులను నాన్‌బెయిలబుల్‌గా మార్చారు
- మా నాయకులపై నమోదైన ఏ కేసుల్లోనూ ఆధారాలే లేవు
- తప్పుడు కేసుల పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయి
- సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాభుమి ప్రతినిధి,నెల్లూరు:
రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన పరాకాష్టకు చేరిందని, ఏడాది పాలనకే కూటమి ప్రభుత్వానికి ప్రజలు పాడెకట్టే పరిస్థితిని తెచ్చుకున్నారని వైయస్ఆర్సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. నెల్లూరు సెంట్రల్ జైల్ లో అక్రమంగా నమోదు చేసిన మైనింగ్ కేసులో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని ఆయన పరామర్శించారు. అనంతరం జైలు బయట మీడియాతో మాట్లాడుతూ అక్రమ కేసులను బనాయించి వైయస్ఆర్‌సీపీ నేతలను అరెస్ట్ చేయడం ద్వారా రాష్ట్రంలో ఒక అరాచక పాలనను సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాగే గత ప్రభుత్వంలో మేం కూడా చేసి ఉంటే చంద్రబాబు మూడు నెలలకే జైలుకు వెళ్ళేవారని అన్నారు. అధికారం ఉందని ఇప్పుడు నమోదు చేస్తున్న అక్రమకేసుల పర్యవసానాలు తరువాత తీవ్రంగా ఉంటాయనే విషయాన్ని చంద్రబాబు, లోకేష్‌లు గ్రహించాలని హెచ్చరిం చారు. ఇంకా ఆయనేమన్నారంటే... రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం పర్యవసానాలు ఏడాది కాలంగా రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు. వ్యవస్థల న్నీ భ్రష్టు పట్టిపోయాయి. ముఖ్యంగా పోలీస్ వ్యవస్థను సర్వనాశనం చేశారు. వరుస పెట్టి తప్పుడు కేసులు పెట్టడం ద్వారా ఆచరణలో చూపి స్తూ వస్తున్నారు. వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని రెడ్ బుక్ కుట్రలో భాగంగానే అరెస్ట్ చేశారు. నిజంగా తప్పు చేసి ఉంటే, ఆధారాలతో అరెస్టు చేసినా అర్థముంటుంది. చట్టప్రకారం నడుచుకుంటే మేము కూడా అభ్యంతర పెట్టేది ఉండదు. కానీ కల్పిత కథలతో పాత్రలను సృష్టించి ఎల్లో మీడియాలో వారం పది రోజులు అసత్య కథనాలతో బురదజల్లే ప్రయత్నం చేస్తారు.

మిగతా 2లో

# దేశభద్రతకు కవచంగా నారీశక్తి

## -మరోసారి సెల్యూట్ చేస్తున్నా

**ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులతో పాటు వారూ భారీ మూల్యం చెల్లించుకున్నారు: నరేంద్ర మోదీ**
**పహల్గామ్ దాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్'**
**భారత నారీశక్తిని సవాల్ చేసి ఉగ్రవాదులు వినాశనం కొనితెచ్చుకున్నారన్న ప్రధాని**
**ఉగ్రవాదులను పోషించేవారికీ భారీ మూల్యం తప్పదని ప్రధాని హెచ్చరిక**
**రాణి అహల్యాబాయి 300వ జయంతి వేడుకల్లో ప్రధాని మోదీ ప్రసంగం**



న్యూఢిల్లీ:పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పరాక్రమానికి చిహ్నంగా నిలిచినట్లు ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. తుపాకీ గుళ్లకు ఫిరంగి గుళ్లతో బదులు ఇవ్వనున్నట్లు పాకిస్థాన్‌కు హెచ్చరిక చేశారు. ఆపరేషన్ సిందూర్ దేశచరిత్రలోనే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేపట్టిన అతిపెద్ద, విజయవంతమైన ఆపరేషన్ అని అన్నారు.మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ, సైన్యం మొదటిసారి మహిళల కోసం రక్షణ ద్వారాలు తెరిచిందని తెలిపారు. నారీశక్తి దేశభద్రతకు కవచంగా మారిందని ప్రశంసించారు. దేశరక్షణలో మహిళల సామర్థ్యాన్ని ఇప్పు డు ప్రపంచమంతా చూస్తోం దన్నారు. ఇందుకోసం గత పదేళ్లలో తమప్రభుత్వం ఎ న్నో చర్యలు చేపట్టిందని ప్రధా ని మోదీ తెలి పా రు. "నౌకాదళానికి చెందిన ఇద్దరు మహిళలు 250 రోజుల సము ద్ర యాత్రను పూర్తిచేశారు. సవాల్ ఎంత పెద్దదైనా భారత మహిళలు విజయం సాధి స్తారు. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కానీ సీమాంతర ఉగ్రవాదం కానీ నేడు భారత మహిళలు దేశభద్రతకు కవచంగా మారారు. దేవీ అహ ల్య పవిత్రభూమి నుంచి దేశంలోని నారీశక్తికి మరోసారి సెల్యూట్ చేస్తున్నాను" అని మోదీ తెలిపారు.భోపాల్‌లో నిర్వహించిన మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్‌లో పాల్గొన్న ప్రధాని మోదీ ఇండౌర్ మెట్రో, దాటియా, సత్నా విమానాశ్రయాల సూపర్ ప్రియారిటీ కారిడార్లను వర్చువల్‌గా ప్రారంభించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రూ.483 కోట్లతో నిర్మించిన కొత్త అటల్ గ్రామ సేవా సదన్ (పంచాయత్ భవన్)లకు ఇవ్వాల్సిన మొదటివిడత మొత్తాన్ని మోదీ బదిలీ చేశారు. 18వ శతాబ్దానికి చెందిన మాల్వాలోని హోల్కర్ రాజవంశానికి చెందిన రాణి అహల్యాబాయి అసాధారణ పాలన, సామాజిక సంక్షేమంపై నిబద్ధతను కొనియాడారు. రాణి అహల్యాబాయికి అంకితం చేసిన పోస్టల్ స్టాంప్, రూ.300 స్మారక నాణాన్ని ప్రధాని విడుదల చేశారు.

# గోశాలల అభివృద్ధికి ప్రత్యేక కమిటీ

అత్యాధునిక గోశాలల ఏర్పాటుకు తెలంగాణ సీఎం రేవంత్ ఆదేశం

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యాధునిక సదుపాయాలతో కూడిన గోశాలలను ఏర్పాటు చేసేందుకు పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోవుల సంరక్షణ, నిర్వహణ మెరుగుపరిచే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నారు.రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణకు సంబం ధించిన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, గోశాలల ఏర్పాటుకు సంబంధించి ఒక ప్రత్యేక కమిటీని నియమించాలని ఆయన సూచించారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లి గ్రామంలో నిర్మించ తలపెట్టిన గోశాలకు సంబంధించిన డిజైన్లను రాబోయే నాలుగైదు రోజుల్లోగా ఖరారు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.ఈ ప్రతిపాదిత కమిటీ, గోశాలల ఏర్పాటుకు సంబంధించిన అన్ని అంశాలపై లోతైన అధ్యయనం చేసి, నిర్దేశిత గడువులోగా సమగ్రమైన, పూర్తిస్థాయి ప్రణాళికను ప్రభుత్వానికి సమర్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తొలి విడతలో భాగం గా, పశు సంవర్ధక, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ కళాశాలలు, అలాగే దేవాలయాలకు చెందిన అందు బాటులో ఉన్న భూముల్లో ఈ ఆధునిక గోశాలలను ఏర్పాటు చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

# టీడీపీ మహానాడు ఒక ఫార్స్

- ప్రజలను వంచించడానికి ఏడాది తరువాత మరో ప్రయత్నం
- మహానాడు ద్వారా ప్రజలకు ఏం చెప్పారు?
- ఏడాది పాలనలో వైఫల్యాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు
- సభ్యత మరిచి దారుణమైన భాషతో విమర్శలకు దిగారు
- శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ



ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం:
కడపలో టీడీపీ అట్టహాసంగా నిర్వహించిన మహానాడు ఒక ఫార్స్‌లా ముగిసిందని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చేసిన మోసంను, ఏడాది పాలన తరు వాత మరోసారి ఈ మహానాడు ద్వారా మోసం చేసేందుకు ప్రయత్నించారని మండిపడ్డారు. మహానాడు ద్వారా ఈ రాష్ట్ర ప్రజల కు అధికార పార్టీగా తెలుగుదేశం ఏ చెప్పిందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఏడాది అసమర్థ పాలనలో వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, సభ్యత మరిచి దారుణమైన భాషతో వ్యక్తిగత దూషణలు చేసేందుకే మహానాడును పరిమితం చేశారని ధ్వజమెత్తారు. చివరికి రాష్ట్రంలో పదోతరగతి పరీక్షలు రాసిన విద్యార్థుల జవాబుపత్రాలను కూడా సరైన విధంగా మూల్యాంకనం చేయించలేని స్థాయికి విద్యాశాఖను తీసుకువెళ్ళిన ఘనత కూడా కూటమి ప్రభు త్వానికే దక్కుతుందని అన్నారు. ఈ చేతకాని ప్రభుత్వంలో విద్యార్థులకు సైతం దారుణమైన అన్యాయం జరగడం అత్యంత బాధాకరమని అన్నారు.కడపలో మహానాడు పేరుతో తెలుగుదేశం పార్టీ పెద్ద డ్రామా ప్రదర్శించింది. కొత్త టెక్నిక్‌లతో లేనివి ఉన్నట్లుగా చూపించారు. ఏడాది కాలంలో ప్రజలకు ఏం చేశారో చెప్పుకోలేక, జిమ్మిక్కులతో ప్రజలను మభ్యపెట్టేం దుకు మూడు రోజుల పాటు చాలా తాపత్రేయ పడ్డారు. ప్రతి రాజకీయ పార్టీకి ఆవిర్భావ దినం సందర్భంగా కార్యక్రమాలు చేసుకోవడం సహజం. అధికారంలో ఉన్న పార్టీ తాను చేసిన పనులను చెప్పుకుంటుంది. కానీ టీడీపీ మాత్రం అధికారంలో ఉండి, ఏడాది కాలంలో ప్రజలకు ఏం చేశారో చెప్పుకోలేక,

మిగతా 2లో

ప్రజాభూమి

## టీడీపీ మహానాడు ఒక ఫార్స్

మొదటిపేజీ తరువాయి

వైయస్‌ఆర్‌సీపీని ఆడిపోసుకుని ఆత్మస్తుతి-పరనిందకే పరిమితమయ్యారు.స్థాయిలేని వ్యక్తులతో సభ్యత లేకుండా మాట్లాడిన భాషను మొత్తం రాష్ట్ర ప్రజానీకం అంతా చూశారు.- మహానాడు సాక్షిగా పథకాలపై ఎందుకు స్పష్టత ఇవ్వలేదు?మహనాడు సాక్షిగా ప్రజలకు హామీ ఇచ్చిన పథకాలను ఎప్పుడు, ఏ తేదీల్లో అమలు చేస్తామో ఎందుకు చెప్పలేక పోయారు? వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వంలో మేం ఏం చేశామో ఇప్పటికీ గట్టిగా చెప్పగలం. వైయస్‌ఆర్ జిల్లా పేరును వైయస్‌ఆర్ కడప జిల్లాగా మార్చుకున్నారు. గత ప్రభుత్వంలో ఎన్టీఆర్ జిల్లాగా విజయవాడ ప్రాంతంలో కొత్త జిల్లాను ఆనాడు సీఎం వైయస్ జగన్ ప్రకటించారు. ఏడాది కూటమి పాలనలో ప్రజలకు జరిగిన మోసాన్ని ఎత్తి చూపుతూ జూన్ 4వ తేదీన రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో 'వెన్నుపోటు దినం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ప్రజలను కలుపుకుని ఆరోజు నిరసనలు, ర్యాలీలు నిర్వహించి, అధికారులకు వినతిపత్రాలు సమర్పించనున్నామని బొత్స అన్నారు

# సంపాదకీయం

## జగన్ షర్మిల మధ్య సయోధ్య ?



అందరూ మనుషులే. అందరికీ కోప తాపాలు ఉంటాయి. అయితే అవి ఎక్కడో ఒక చోట ఆగుతాయి. మంటలు చల్లారుతాయి. తరువాత నార్మల్ గానే ఉంటుంది. మరి రక్తం నీరు కన్నా చిక్కన అంటారు. పైగా రక్త బంధం, తోడబుట్టిన బంధం. దాంతో ఏదో కాడికి ఏదో నాటికి కలహించుకునే వారు కలసిపోవడం జరుగుతుందని అంటారు.ఇలాంటి ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. తోడళ్ళుల్లు చంద్రబాబు దగ్గుబాటి కలుస్తారు అని ఎవరైనా అనుకున్నారా కానీ అది జరిగింది. అంతా ఆ ఇద్దరిని చూసి ఎంతో సంతోషించారు. ఇపుడు చూస్తే వైఎస్సార్ ఫ్యామిలీలో జగన్ ఆయన సోదరి షర్మిల కలుస్తారు అన్న వార్తలు వినిపిస్తున్నాయి.జగన్ తో విభేదించి 2021 ఫిబ్రవరి నుంచి బాహాటమైన షర్మిల ఆవేదన ఆవేశంగా మారి ఒక పార్టీని సొంతంగా ఆమె చేత పెట్టించింది. అది కాస్తా చివరికి కాంగ్రెస్ లో విలీనం అయింది. ఏపీకి షర్మిల వచ్చి మరీ కాంగ్రెస్ అధ్యక్షురాలు అయింది. వైసీపీ ఓటమికి ఎన్నో కారణాలు అయితే వాటిలో ప్రధాన కారణాలలో ఒకటిగా షర్మిల ఉందని అంటారు. ఆమె పండించిన చెల్లెలు సెంటిమెంట్ కి రాయలసీమ కరిగి వైసీపీ అధినాయకత్వాన్ని సొంత గడ్డ మీదనే ఓడించింది అని అంటారు. ఆ కారణంగానే కనీసం ప్రతిపక్ష హోదా కూడా జగన్ కి దక్కకుండా పోయింది అని చెబుతారు.ఇలా జగన్ వర్సెస్ షర్మిలగానే ఏపీ రాజకీయం కొన్నాళ్ళ పాటు వేడిగా వాడిగా సాగింది. అయితే షర్మిల విషయంలో జగన్ బయటకు పెద్దగా విమర్శలు చేయకుండా జాగ్రత్తగానే వ్యవహరించారు. కానీ షేర్ల విషయంలో ట్రిబ్యునల్ కోర్టు దాకా వ్యవహారం వెళ్ళింది.

జగన్ కి తల్లిని చెల్లెలుని ఇంటి నుంచి పంపేశారు అన్న నింద బాగా పడింది. నిన్నటికి నిన్న లోకేష్ కడపలో ఇదే విషయం మీద బిగ్ సౌండ్ చేశారు. ఈ ఒక్క ఇష్యూ వైసీపీని కలవరపెడుతూనే ఉంది సెంటిమెంట్ గా ఇది ఎప్పటికీ హాట్ టాపిక్ గానే ఉంటుంది. అదే వైసీపీకి ఇబ్బందులు తెస్తుందని కూడా అంటున్నారు.ఈ క్రమంలో కూటమి మరింత బలంగా మారుతున్న వేళ జగన్ చుట్టూ కేసుల ఉచ్చు బిగుస్తున్న వేళ వైసీపీ చాలా ఇరకాటంలో పడుతోంది అని అంటున్నారు. దాంతో పాటుగా అటు షర్మిల వైపు చూసినా ఆమె రాజకీయం కూడా సాఫీగా సాగడం లేదు అని అంటున్నారు. దాంతో రాజకీయాల్లో ఏమైనా జరగవచ్చు అన్నట్లుగా ఈ ఇద్దరూ తిరిగి కలుస్తారా అన్నది ఒక గాసిప్ గా మొదలై ప్రచారం సాగుతోంది. దానికి ఒక సంకేతంగా జగన్ సొంత పత్రిక సాక్షిలో షర్మిల గురించిన వార్త రావడం అని అంటున్నారు. తాత వైఎస్ రాజారెడ్డి వందవ జయంతి వేళ షర్మిల ఇడుపులపాయలో పాల్గొన్న కార్యక్రమాన్ని సాక్షిలో కవర్ చేయడం అంటే పెద్ద వింతే అని అంటున్నారు.జగన్ తో విభేదించిన తరువాత షర్మిల వార్తలు ఏవీ సాక్షిలో అసలు కవర్ చేయడం లేదు అని చెబుతారు.

అలాంటిది ఇపుడు షర్మిల వార్త రావడంతో జగన్ చెల్లెలు మీద సాఫ్ట్ కార్నర్ తో ఉన్నారా కొంత అయినా సానుభూతిని చూపిస్తున్నారా అన్న చర్చ మొదలైంది. మరో వైపు చూస్తే ఆస్తుల వ్యవహారంలో ఇద్దరి మధ్య రాజీకి చర్చలు సాగుతున్నాయని అంటున్నారు. దాంతో ఏమైనా జరగవచ్చు అనే అంటున్నారు. చూడాలి మరి ఇవి ఒట్టి గాసిప్ నా లేక నిజాలుగా మారుతాయా అన్నది.

## మేం ఇలా చేసి ఉంటే 3 నెలలకే చంద్రబాబు జైల్లో ఉండేవారు

మొదటిపేజీ తరువాయి

ఎవరెవరినో ఎక్కడెక్కడి నుంచో పట్టుకొచ్చి వారి నుంచి తప్పుడు వాంగ్మూలాలు తీసుకుని మా నాయకుల మీద అక్రమ కేసులు నమోదు చేసి జనం మెదళ్లలోకి విషం ఎక్కిస్తున్నారు. ఏడాది పాలనతో చెడిపోయిన వ్యవస్థను చూసి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. వ్యవస్థల్లో జవాబుదారీతనం లేకుండా విశృంఖల చర్యలతో రెచ్చిపోతే ఏం జరుగుతుందో ఇప్పటికే ప్రజలు ఒక అవగాహనకు వచ్చారు.

కూటమి ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదుప్రజల వాయిస్‌ను బలంగా వినిపిస్తున్న వారిని అక్రమంగా అరెస్ట్ చేసి, వారి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. తద్వారా వైయస్సార్సీపీ లేకుండా చేయాలనేది ప్రభుత్వ ఆలోచన. వైయస్సార్సీపీని ఎంత తొక్కాలని చూస్తే అంత బలంగా తిరిగి పైకి లేస్తుంది. రెండు మూడు నెలలు జైల్లో పెట్టడం మినహా మమ్మల్ని ఏం చేయలేరు. ఆ విధంగా మా పార్టీని మరింత బలోపేతం చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీలు ఏడాది కాలంలోనే ప్రజల మద్దతు కోల్పోయాయి. తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు ఎవరూ నోరెత్తకుండా మా నాయకులు, కార్యకర్తల మీద అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులకు దిగుతు న్నారు. ఎవరూ ప్రభుత్వాన్ని ప్రశ్నించ కూడదనే ఆలోచనతో వాటిని చూపించి సమాజంలో భయోత్పాత వాతావరణం సృష్టిస్తున్నారు. ప్రజలను కూడా భయపెట్టడానికి ప్రసార సాధనాలను ఎక్కువగా వాడుతున్నారు. దీని ముసుగులో విచ్చలవిడిగా దోపిడీలకు పాల్పడుతున్నారు. సోషల్ మీడియా యాక్టివిస్టుల మీద కూడా కిడ్నాపులు, హత్యాయత్నం కింద నమోదు చేసే సెక్షన్ల కింద కేసులు పెడితే అరాచకాలకు అంతే ఉండదు. రాజకీయపార్టీ నాయకులనే ఇంత దారుణంగా అక్రమంగా అరెస్టులు చేయగలిగినప్పుడు ఇక సామాన్యుల పరిస్థితి ఏంటనేది ప్రజలు కూడా అర్థం చేసుకోవాలని సజ్జల అన్నారు.

## పేదలకు నిత్యావసరాలు అందించడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వం పేదలకు రేషన్ సరుకులు అందించే చౌకధరల దుకాణాలను మూసివేసిందని పవన్ విమర్శించారు. "ఇంటింటికీ సరుకులు అందిస్తామని చెప్పి, రూ.1,600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేశారు. అయితే, ఇంటింటికీ ఇవ్వడం మానేసి, నెలలో ఒకటి రెండు రోజులు మాత్రమే ప్రధాన కూడళ్లలో వాహనాలు నిలిపి సరుకులు పంపిణీ చేయడంతో ఎంతో మంది పేదలు ఇబ్బందులు పడ్డారు" అని ఆయన అన్నారు. రేషన్ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకోవాల్సి వచ్చిందని, చిరుద్యోగాలు చేసుకునే వారు సెలవులు పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మిగిలిన రేషన్ బియ్యం, ఇతర సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరిపిందని పవన్ తెలిపారు. ఈ విచారణలో భాగంగా వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని కాకినాడ, విశాఖపట్నం ఓడరేవుల్లో పట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఇటువంటి అక్రమాలను అరికట్టేందుకే, తిరిగి చౌకధరల దుకాణాల ద్వారానే పేదలకు నిత్యావసరాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన స్పష్టం చేశారు.ఈ కొత్త విధానంలో భాగంగా, దివ్యాంగులు మరియు 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు వారి ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందించే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పేద ప్రజలకు సక్రమంగా, సకాలంలో నిత్యావసరాలు అందేలా చూడటమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన పునరుద్ఘాటించారు.

## రేషన్ వద్దనుకుంటే డీబీటీ పద్ధతిలో డబ్బులు

మొదటిపేజీ తరువాయి

తప్పు చేసే వారిని చండశాసనుడిలా వెంటాడుతానని అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం చెయ్యేరులో పేదల సేవలో కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ శ్రామికులు రత్నమ్మ, మరియమ్మకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పింఛన్లు అందజేశారు. అనంతరం ప్రజావేదిక బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పింఛన్లతో పేదల కళ్లలో ఆనందమనది పేదల కోసం పనిచేసే ప్రభుత్వం. మన దేశంలో పింఛన్లు ప్రతి నెలా 64 లక్షల మందికి ఇస్తున్నాం. 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు అందించాం. గత ప్రభుత్వంలో ముక్కుతూ మూలుగుతూ పింఛన్లు ఇచ్చారు.

రూ.200 పింఛన్ని రూ.2 వేలు చేసింది మన ప్రభుత్వమే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ.3,000 పింఛను రూ 4000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ.10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్టే పింఛన్లూ అందిస్తున్నాము. భగవంతుడు కనికరిస్తే భవిష్యత్‌లో పెన్షన్లు పెంచుతాం. భర్త చనిపోతే భార్య కు పెన్షన్ ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం. గత ప్రభుత్వంలో భర్త చనిపోతే భార్యకు వితంతు పింఛను ఇవ్వలేదు. నేడు 71,380 మందికి రూ. 4 వేలు అందించాము. భర్త చనిపోయిన వారు అనాథగా మిగిలిపోకూడదని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. అలాగే ఈ నెలలో 2 నెలల పింఛను కలిపి తీసుకునే లబ్ధిదారులు 1,22,975 మంది ఉండగా, 3 నెలల ఫింఛను కలిపి తీసుకునేవారు 9176 మంది ఉన్నారు. వీరికి రూ.111.41 కోట్లను విడుదల చేశాము. మనకంటే ధనిక రాష్ట్రాలున్నాయి. వారికి ఆదాయమూ ఎక్కువ వస్తోంది. కానీ వారికంటే మనమే ఎక్కువ పింఛను ఇస్తున్నాం. మహారాష్ట్రకు దేశంలోనే అన్ని రాష్ట్రాలకంటే ఎక్కువ ఆదాయం వస్తున్నప్పటికీ వారు పింఛను కింద ఇచ్చేది రూ. 1000 మాత్రమే. తెలంగాణలో రూ. 2,500 ఇస్తున్నారు.

ప్రతి ఇంటికీ పెద్ద కొడుకుగా ఉంటానని నేను చెప్పిన మాట నిలబెట్టుకున్నాను. ఏడాదిలో 100 రోజులు కష్టపడితే రూ. 30 వేలు వస్తాయి. నేను నెలకు రూ. 4 వేలు లెక్కన 12 నెలల్లో రూ. 48 వేలు ఇస్తున్నాను. వారికొచ్చే ఆదాయం కంటే నేనిచ్చే పింఛనే ఎక్కువ. దుకాణాల ద్వారా రేషన్ పంపిణీజూన్ 1 నుంచి రేషన్ దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ చేయబోతున్నాము. దివ్యాంగులు, వృద్ధులకు ఇంటివద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేస్తాము. రేషన్ వద్దనుకునే వారికి డీబీటీ పద్ధతిలో నగదు ఇస్తాము. గతంలో డోర్ డెలివరీ పేరిట ఇచ్చినట్లే ఇచ్చి మళ్లీ వాళ్లే తీసుకుని కాకినాడ పోర్టుకు తీసుకొచ్చి మాఫియా రాజ్యాన్ని నడిపారు. అండగా ఉండి ఆదుకుంటాం కోనసీమలో వరి ఎక్కువ పండటంతో ఇక్కడి ప్రజలు ఎక్కువగా రైస్ తిని అనారోగ్యం పాలవుతున్నారు. డయాబెటీస్ వల్ల పోలిశెట్టి దుర్గాప్రసాద్ కాలు కోల్పోయాడు. అతనికి పింఛను మంజూరు చేస్తున్నాను. బీటెక్ చదివిన అతని కుమార్తె సత్య అనితకు ప్రభుత్వం తరపున రూ. లక్షా 50 వేలు , ఉద్యోగం ఇస్తాము. అలాగే బీఎస్సీ కంప్యూటర్స్ చేసిన సాయి లక్ష్మీ చంద్రకు కూడా ఉద్యోగం ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. రాష్ట్రంలో 5 లక్షలమంది వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నారు. దీనిపై మరింత శ్రద్ధ పెడతాము. నాలుగు నెలలకు ఒకసారి గ్యాస్ డబ్బులుఈ ఏడాది జూన్‌లో డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి పోస్టింగులు ఇస్తాం. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ రూ.15 వేలు చొప్పున జమ చేస్తాం. అన్నదాత కింద అర్హులైన ప్రతి రైతుకూ ఏటా రూ.20 వేలు ఇస్తాం. మత్స్యకారుల పొట్టగొట్టే 217 జీవో రద్దు చేశాం. మత్సకారుల సేవలో భాగంగా రూ.20వేలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. రూ.5 కే అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నాం. త్వరలో నియోజకవర్గానికో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తాం. ఇప్పటికే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ రీయింబర్స్ మెంట్ కు ఉత్తర్వులు ఇచ్చాం. పవర్ లూమ్ లకు 500, హ్యాండ్ లూమ్‌కు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాము. స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేశాము. గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయించాము. ఎస్సీ వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం సాధించాము. దేవాలయాల్లో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులను పాలకమండళ్ల సభ్యులుగా నియమించాము. వేద విద్య అభ్యసించే నిరుద్యోగులకు యువగళం కింద నెలకు రూ.3 వేలు ఇస్తున్నాము. దీపం పథకం కింద ఆడబిడ్డలకు 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాము. ఇకపై ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ఆడబిడ్డల అకౌంట్‌కే నేరుగా గ్యాస్ డబ్బులు జమ చేస్తాం. వెనకబడిన వర్గాలకు ఆర్థిక చేయూతవెనకబడిన వర్గాల కోసం పనిచేసే పార్టీ తెలుగుదేశం. మొన్నటి బడ్జెట్ లో బీసీలకు రూ.47,456 వేల కోట్లు వీరి అభివృద్ధికి కేటాయించాము. అధికారంలోకి రాగానే ధాన్యం రైతులకు రూ.1,670 కోట్లు విడుదల చేశాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నాం. గత ప్రభుత్వంలో పంచాయతీలకు రూ.990 కోట్లు బకాయిలు పెట్టి పోయారు. ఆ డబ్బులు ఇచ్చి ఫైనాన్స్ కమిషన్ డబ్బులు తెచ్చాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఒక్క రోజులోనే అన్ని పంచాయతీల్లో పనులు ప్రారంభించారు. పల్లె పండుగ కింద రూ.4,500 కోట్లు వెచ్చించి 30 వేల పనులకు శ్రీకారం చుట్టాం. ఇప్పుడు మళ్లీ ప్రారంభిస్తున్నాం. వాట్సాప్ సేవలకు శ్రీకారం చుట్టాం. నరేగా పనులు పూర్తి చేసి గ్రామాల్లో వెలుగులు తెస్తున్నాం. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 94 పథకాలకు కేంద్రం ఇచ్చిన డబ్బులు దారి మళ్లించి రాష్ట్రాన్ని బ్లాక్ లిస్ట్ లో పెట్టే పరిస్థితి తెచ్చారు. వీళ్లు దుర్వినియోగం చేసిన డబ్బులు తిరిగి చెల్లించి కేంద్ర పథకాలు పునరుద్ధరించాం. ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసి విద్యుదుత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. సోలార్ రూఫ్ టాప్ పథకం కింద 35 లక్షల కుటుంబాలకు సౌర విద్యుత్ యూనిట్లు ఇవ్వాలనుకుంటున్నాం. అనుమతులు రాగానే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల సూర్యఘర్ యూనిట్లు ఇస్తాం. ఎస్సీ, ఎస్టీలకు 2 కిలోవాట్ల వరకు సౌర ప్యానెళ్లు ఉచితంగా ఇస్తాం.

బీసీలకు కేంద్రం ఇచ్చే సబ్సిడీకి అదనంగా రూ.20 వేలు సమకూరుస్తాం. కరెంటు ఉత్పత్తి చేసుకుని ఎలక్ట్రికల్ వాహనాలు కూడా ఉపయోగించుకోవచ్చు. మహిళా భద్రతకు ప్రత్యేక చర్యలుమహిళల భద్రతకు శక్తి టీం లు ఏర్పాటు చేశాం. గత ప్రభుత్వంలో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా దొరికింది. డగ్స్ అమ్మినా, తీసుకున్నా తాటతీస్తాను. ఈగల్ వ్యవస్థ తెచ్చి కట్టడి చేశాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో కనీసం ఒక్క రోడ్డు కూడా వేయలేదు. రాష్ట్రమంతటా రోడ్లపై గోతులు పెట్టి పోయారు. ఆ గోతులు పూడ్చేందుకు రూ.1,200 కోట్లు ఖర్చయింది. 20 వేల కిలోమీటర్ల రోడ్లు మరమ్మతులు చేశాం. గత ప్రభుత్వంలో చెత్త పైనా పన్ను వేశారుకానీ చెత్త మాత్రం తీయలేదు. మేం రాగానే చెత్త పన్ను రద్దు చేశాము. 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఈ ఏడాది అక్టోబర్ నాటికి తీసేస్తాం. ఆర్య వైశ్యుల ఇలవేల్పు కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాం.

అమరావతిలో ఐదు ఎకరాల్లో పొట్టి శ్రీరాములు విగ్రహం నెలకొల్పుతాం. టీచర్ల కు మేలు జరిగేందుకు 177 జీవో రద్దు చేశాం. పోలీసులకు రూ. 213 కోట్ల సరండర్ లీవ్ లకు డబ్బులు ఇచ్చాం. ఉద్యోగుల డబ్బులు, ప్రావిడెంట్ ఫండ్ లు గత పాలకులు వాడేసుకున్నారు. మేం అధికారంలోకి వచ్చాక రూ.7,500 కోట్లు చెల్లించాం. అంగన్వాడీ , ఆశాలకు రూ. లక్షా5 0 వేల మేర లబ్ధి చేకూర్చేలా గ్యాట్యుటీ ఇచ్చాం. నవజాత శిశువులు కోసం 11 వస్తువులతో ఎన్టీఆర్ బేబీ కిట్లు తెస్తున్నాం. యువత కోసం పెద్ద ఎత్తున పెట్టుబుడులు వస్తున్నాయి.

20 లక్షల ఉద్యోగాల హామీ నిలబెట్టుకుంటాను. ఏపీలో ఎలా పెట్టుబడులు పెట్టాలని ఢిల్లీలో పారిశ్రామికవేత్తలు అడిగారు. ఇక్కడ సీబీఎన్ ఉన్నాడు...రండి అని చెప్పాను. జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. ప్రతి ఒక్కరూ ఇద్దరికంటే తక్కువ కాకుండా పిల్లల్ని కనాలి. కోనసీమ ఒకప్పుడు అందాలసీమకోనసీమ ఒకప్పుడు అందాలసీమ. ఇక్కడ తలసరి ఆదాయం తగ్గింది. తలసరి ఆదాయం, అభివృద్ధిలో కోనసీమ కంటే అనంతపురం ముందుంది. ఆక్వా పెంపకం, కొబ్బరి తోటల సాగుతో కొంత వరకే ఆదాయం వస్తోంది. పాడి పరిశ్రమలు కూడా అభివృద్ధి కావాలి. కోకో వేస్తే అదనపు ఆదాయం వస్తుంది. 90 వేల ఎకరాల్లో కొబ్బరి సాగువుతోంది. వీటిలో కోకో లేదా పశుగ్రాసం వేస్తే ఆదాయం రెట్టింపవుతుంది. కోనసీమ జిల్లాలో పేదలకు రెండు గేదెలు అందిస్తే వారు ఆర్థికంగా ఎంతోకొంత సంపాదించుకుంటారు. వీరికి సాయంపై చర్యలు తీసుకుంటాము.

ఈ జిల్లాకు నా మిత్రుడు బాలయోగి గుర్తొస్తాడు. అతడు మామూలు కుటుం బంలో పుట్టి లా చేశాడు. దళితుడిని పార్లమెంటు స్పీకర్ చేసిన ఘనత టీడీపీదే . టీడీపీ అన్ని కులాలు, అన్ని వర్గాల పార్టీ. 1996లో గోదావరి తుఫాను సమయంలో నేను రాజమండ్రికి సచివాలయాన్ని తీసుకొచ్చి 15 రోజులు ఇక్కడి నుంచే పనిచేశాను. తప్పు చేస్తే తాట తీస్తాఇటీవల ఒక పాస్టర్ మరణాన్ని హత్యగా చిత్రీకరించి కొందరు విష ప్రచారం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలు, ఘోరాలు చేయడం వారికి అలవాటుగా మారింది. బాబాయ్‌ని చంపి గుండెపోటుగా ప్రకారం చేసి తెల్లారేసరికి నారాసుర రక్త చరిత్రగా చిత్రీకరించి డ్రామాలాడారు. గత ప్రభుత్వంలో టీటీడీలో కూడా అరాచకాలు చేసి ఇప్పుడు మనమేదో విఫలమైనట్టు విష ప్రచారం చేస్తున్నారు. ఒకప్పుడు హైదరాబాద్ లో మత కల్లోలాలు సృష్టిస్తే టీడీపీ వచ్చాక మత సామరస్యాన్ని కాపాడింది. రాయలసీమలో ఎన్నికలు వస్తే బాంబులు అడిగేవారు. మేమొచ్చాక ఫ్యాక్షన్ జాడ లేకుండా చేశాం. అంబేద్కర్, ఎన్టీఆర్, రంగా విగ్రహాలనూ వదలకుండా విగ్రహాల రాజకీయం చేస్తున్నారు. ఆర్థిక ఉగ్రవాదులు సమాజాన్ని అతలాకుతలం చేద్దామనుకుంటున్నారు. వారి ఆటలు సాగనివ్వను.గోదావరి మృతులు కుటుంబాలకు రూ.2 లక్షల సాయంపల్లంకుర్రు, మూలపాడు బ్రిడ్జ్, ముమ్మిడివరం, కాట్రేని కూడా ఆర్ అండ్ బి రోడ్డు, గోగులంక బ్రిడ్జ నిర్మాణం చేపడతాము. కుండలేశ్వరం ఫ్లడ్ బ్యాంక్ ఆధునీకరణ పనులకు నిధులు మంజూరు చేస్తాం. చెయ్యేరు గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేస్తాం.

నియోజకవర్గంలో విద్యార్థినుల కోసం బీసీ రెసిడెన్షియల్ స్కూలు, కాలేజీ మంజూరు చేస్తున్నాను. ఇటీవల గోదావరిలో స్నానానికి వెళ్లి విద్యార్థుల మృతి బాధించింది. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల ఎక్స్ గ్రేషియా అందిస్తాము. పీ4తో పేదరిక నిర్మూలన మడికి లక్ష్మి, చెయ్యేరు : నా భర్త కేన్సర్ తో చనిపోయాడు. నాకు ముగ్గురు ఆడపిల్లలు. నాకు సొంత ఇల్లు కూడా లేదు. పూట గడవడం కష్టంగా ఉంది. వితంతు పింఛను ఇప్పించి, ఇల్లు కట్టించండి. సీఎం ; మడికి లక్ష్మి భర్త కేన్సర్ తో చనిపోవడం బాధిస్తోంది. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి.

బిల్ గేట్స్ ఫౌండేషన్ ద్వారా బిల్ గేట్స్ ఫౌండేషన్ ద్వారా రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో మెరుగైన సేవలకు ఒప్పందం కుదుర్చుకున్నాము. లక్ష్మి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. ఆమెకు పెన్షన్ తో పాటు ఇల్లు కూడా కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. నాగేంద్ర రావు, మార్గదర్శి : మేము చిన్న కుటుంబం నుంచి వచ్చాము. ఆక్వాలో సంపాదించాము. పేదలకు సాయం చేయాలని అనుకుంటున్నాము. మడికి లక్ష్మి కుటుంబానికి ఆర్థిక చేయూత అందిస్తాము. ఆమె ముగ్గురు పిల్లల చదువు, వైద్య ఖర్చు లు నేను భరిస్తాను. సత్యవతి, చెయ్యేరు : నా భర్త ఇస్త్రీపని చేస్తాడు. మాకు ఉండటానికి ఇల్లు కూడా లేదు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుకుంటున్నాము. *రామరాజు, మార్గదర్శి : * సత్యవతి కుటుంబానికి ఎటువంటి ఆర్థిక సాయం చేయడానికైనా మేము సిద్ధంగా ఉన్నాము. అలాగే మరో ఐదు కుటుంబాలను దత్తత తీసుకుని ఆర్థికంగా ఆదుకుంటాను.

## లిక్కర్ డాన్ చంద్రబాబు... ఎన్టీఆర్ నే కాదు, రాష్ట్ర ప్రజలకూ వెన్నుపోటు పొడిచారు!

### - చంద్రబాబు అవినీతిని కాగ్ స్వయంగా బయట పెట్టింది...

ప్రజా భూమి శాఖ ప్రతినిధి




"జూన్ 4న వెన్నుపోటు దినం"పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్. చంద్రబాబు హయంలో 25 వేల కోట్ల లిక్కర్ కుంభకోణం చేసిన లిక్కర్ డాన్ చంద్రబాబు అని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఆశీలమెట్ట కార్యాలయంలో శనివారం ఉదయం దక్షిణ వైసీపీ శ్రేణులతో కలిసి 4 తేదీన జరగనున్న "వెన్నుపోటు దినం" పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్కుమార్ మాట్లాడుతూ ఏడాదికి ఐదువేల కోట్ల రూపాయలు చొప్పున బాబు అవినీతికి పాల్పడ్డాడని స్వయంగా కాగ్ రిపోర్టులు బయటపెట్టిందన్నారు. ఈ డబ్బు మొత్తం చంద్రబాబు జేబులోకి వెళ్లిందని ఆరోపించారు. ఈ స్కామ్ లో బెయిల్ మీద ఉన్నాడని, నేడు అదే కోవలో కూటమి ప్రభుత్వంలో ఊరురా బెల్ట్ షాపులు పెట్టి ఇష్టానుసారంగా రేట్లు పెంచాడని ఆరోపించారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో కూడా జగన్మోహన్ రెడ్డి సంక్షేమాన్ని, ఆపకుండా పేదలని ఆదుకున్నారన్నారు. అప్పుడు కూడా 8.9శాతం జీడిపి ఉండగా నేడు చంద్రబాబులో 3.8 జిడిపి తగ్గినప్పటికీ కేంద్ర బిజెపి చూస్తూ ఊరుకోవడం అన్నారు. ఏడాది పాలనలోనే రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్న చంద్రబాబు ను ప్రశ్నించలేని పవన్ కళ్యాణ్ అమలు కాని హామీలు ఇచ్చి అన్ని వర్గాల ప్రజలకు వెన్నుపోటు పొడిచారని దుయ్యబట్టారు. నాడు ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచి 2024 ఎన్నికల్లో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచారని వాసుపల్లి గణేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు ఇచ్చిన ఏ హామీలు కూడా అమలు చేయకపోగా వారి ఆత్మ అభిమానంపై దెబ్బ కొడుతున్నారని దుయ్యబట్టారు. నాడు ఇంటి వద్దకే రేషన్ అందించడానికి జగన్మోహన్ రెడ్డి 9500 వాహనాలకు సబ్సిడీ ద్వారా కేవలం నాలుగు లక్షల కే అందించి, 18500 మందికి ఉపాధి కల్పించారన్నారు. తద్వారా రాష్ట్రంలో కోటి 50 లక్షలు పైగా రేషన్ కార్డుదారులకు దుకాణాలకు వెళ్లకుండా ఇంటి వద్దకే రేషన్ అందిస్తే, దానిని కూడా చంద్రబాబు నిర్వీర్యం చేయడం దుర్మార్గమన్నారు. 18500 మంది వ్యాన్ డ్రైవర్లు, పరోక్షంగా పనిచేస్తున్న కార్మికులు రోడ్డున పడేసారన్నారు. ఇక రెడ్ బుక్ రాజ్యాంగం నడిపిస్తున్న నారా లోకేష్ కి విద్యాశాఖ మంత్రి ఇచ్చి విద్యావ్యవస్థను పూర్తిగా నాశనం చేశారన్నారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షలు ఫలితాలు కి 50పైగా శాతం విద్యార్థులు రీవాల్యుయేషన్ కి పెట్టుకోవడం చరిత్రలో మొదటిసారన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కు ను కాలరాస్తూ అసెంబ్లీలో ప్రశ్నించే ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా రబ్బర్ స్టాంప్ మాదిరిగా ఇష్టానుసారంగా ప్రతిపాదనలు చేసుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. డిపిటీ ద్వారా జగన్మోహన్ రెడ్డి రెండు లక్షల 65 వేల కోట్ల రూపాయలు అవినీతికి తావు లేకుండా పేద ప్రజలకు నేరుగా అందించిన ఘనత వైయస్సార్సీపి ప్రభుత్వందేనన్నారు. అధికారం చేపట్టాక ఇచ్చిన హామీలు కన్నా అధికంగా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి కాగా నేడు పోటములో చంద్రబాబు సూపర్ సిక్స్ అంటూ 12 నెలలు కావస్తున్న ఈ ఒక హామీను కూడా అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచారని దుయ్యబట్టారు. ఈ నెల నాలుగో తేదీన జరగనున్న వెన్నుపోటు దినం విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తద్వారా ప్రజలకు కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలు అక్రమాలు ప్రజలకు అవగాహన పరచాలని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దక్షిణ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీజీఆర్ఎఫ్ ఛైర్మన్గా బి.సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



ఎలక్ట్రిసిటీ కన్స్యూమర్ గ్రీవన్స్ రెడ్రసల్ ఫోరం (సీ.జీ.ఆర్.ఎఫ్) ఛైర్మన్గా రెండవ పర్యాయం బి.సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీఈపీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మాది ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. మూడేళ్లు పాటు పదవిలో కొనసాగుతారు. 2022 నుంచి 2025 వరకు కూడా సత్యనారాయణ సీజీఆర్ఎఫ్ ఛైర్మన్గా సేవలందించారు. కాగా రాష్ట్రంలోని వివిధ న్యాయస్థానాల్లో 1998 నుంచి 2022 వరకు 24 సంవత్సరాలు పాటు జూనియర్ సివిల్ జడ్జి, సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా జడ్జి హోదాల్లో న్యాయమూర్తిగా పనిచేశారు. ఆఖరిగా 2022లో జిల్లా జడ్జిగా పదవీ విరమణ చేశారు. విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి గత మూడేళ్లా ఆయన నిబద్ధతతో తీర్పులు ఇచ్చారు. కాగా సత్యనారాయణ పునర్నియామకం పట్ల రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి రాష్ట్ర సలహా కమిటీ సభ్యులు, కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాండ్రేగుల వెంకటరమణ, ఏపీఈపీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్.హరిబాబు (ఫైనాన్స్), సీజీఆర్ఎఫ్ సభ్యులు ఎన్.మురళీకృష్ణ (ఇండిపెంట్), ఎస్.సుబ్బారావు (ఫైనాన్స్), బి.సులేఖరాణి (టెక్నికల్) హర్షం ప్రకటించారు.

## 57 వార్డులో పెన్షన్ పంపిణీ చేసిన గణబాబు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి




ఆంధ్ర రాష్ట్ర సంక్షేమ పథకాల్లో భాగంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ని మన ప్రియతమ నాయకులు ప్రభుత్వ విప్ శ్రీగణబాబు , గౌరీ నగర్, తుమ్మడిపాలెం, సుభాష్ నగర్ ప్రాంతాల్లోవారి ఇంటి వద్దకు వెళ్లి గణబాబు చేతుల మీదుగా పెన్షన్ ని అర్హులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూన్-5 జోనల్ కమిషనర్ రాము , కార్పొరేటర్ ముర్రువాణి , 57 వార్డ్ అధ్యక్షులు మరియు గవర కార్పొరేషన్ డైరెక్టర్ పెంటకోట అజయ్ బాబు, ఏ.పీ.డి కృపానందం, వాడు క్లస్టర్ ఇంచార్జ్ పెంటకోట రాజు వార్డులో ముఖ్య నాయకులు మహిళలు పాల్గొన్నారు

## నిజాయితీకి, క్రమశిక్షణకు మారుపేరు బుల్లె శ్రీనివాసులు

### సీనియర్ అసిస్టెంట్ బుల్లె శ్రీనివాసులు పదవీ విరమణ సభలో వక్తలు

ప్రజా భూమి బ్యూరో, అనంతపురం :



విధి నిర్వహణలో ఎన్ని ఒత్తుడులు ఎదురైనా క్రమశిక్షణతో నిజాయితీగా నిక్కిచ్చిగా పనిచేసిన ఘనత బుల్లె శ్రీనివాసులు దక్కుతుందని పదవీ విరమణ సభలో వక్తలు వ్యాఖ్యానించారు. శనివారం అనంతపురం నగరంలో పాత ఊరు అయన స్వగృహం నందు జరిగిన పదవీ విరమణ సభ ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ఉద్యోగులు, స్నేహితులు కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు. సభలు ఉద్దేశించి ఉపాధ్యాయ నేతల మాట్లాడుతూ ఉద్యోగ పదవీకాలంలో ఎన్నో ఒత్తుడులు ఎదురైనా సరే నిజాయితీతో , ముక్కుసూటిగా పనిచేశారని వారు పేర్కొన్నారు. చాలా కాలం పాటు అనంతపురం నగరపాలక సంస్థలో విధులు నిర్వహించిన శ్రీనివాస్ కి ప్రత్యేక గుర్తింపుందన్నారు. అనంతరం కొన్ని కారణాల రీత్యా నగరపాలక సంస్థ రాజేంద్ర మునిసిపల్ ఉన్నత పాఠశాల లో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న బుల్లె శ్రీనివాసులు శనివారం పదవీ విరమణ చేసారు. వృత్తినే దైవంగా భావించి అంకితభావంతో పనిచేసి అందరి మన్నలు పొంది నేడు పదవి విరమణ చేయుచున్న సందర్భంగా మా మిత్రుడు మాకు బిఏ డిగ్రీలో క్లాస్ మీట్ ప్రస్తుతం రాజేంద్ర నగరపాలక ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ నేడు పదవి విరమణ చేయుచున్న శ్రీనివాసులు కి ప్రజా భూమి బ్యూరో డి రాజా హొన్నూర్, నగర పాలక సంస్థలో సీనియర్ అసిస్టెంట్ బిఎస్ కృష్ణమూర్తి, రాజేంద్రప్రసాద్ బాబు, డోన్ మున్సిపాలిటీ రెవెన్యూ ఆఫీసర్ శ్యామరాజు ఆయన సేవలు కొనియాడి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో పనిచేసే అంచలంచలగా ఎదిగి అందరిమన్నలు పొంది మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి నేడు పదవి విరమణ చేయుచున్న మా నాన్న బుల్లె శ్రీనివాసులకి కుటుంబ సభ్యులు భార్య బుల్లె శిరీష, కుమారుడు బుల్లె కృష్ణ కాంత్, కుమార్తె దీప్తి, అల్లుడు సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై రేణుక, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు.

## ఈ-శ్రమ్ పోర్టల్లో వివరాలు నమోదు చేసుకోండి..

**కేంద్ర రాష్ట్ర ఆరోగ్య సంక్షేమ, ఆర్థిక ప్రయోజనాల లబ్దిని పొందండి..**

**జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:




సంఘటిత, అసంఘటిత రంగాలలోని పనిచేస్తున్న కార్మికులు ఈ%-%శ్రమ్ పోర్టల్లో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ కోరారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనిక ప్రణాళికకు అనుగుణంగా దశల వారీగా లక్ష్యాలను చేరుకునే విధంగా జిల్లాస్థాయిలో కలెక్టరేట్ ప్రాంగణంలో శనివారం ఇగ్నైట్ ప్రత్యేక సెల్లో ఏర్పాటు చేసిన కార్మిక శాఖ స్టాల్ను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఒక కుటుంబం- ఒక పారిశ్రామికవేత్త సాకారం దిశగా ఔత్సాహికులను సరికొత్త ఆలోచనలతో పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఈ సెల్ అవసరమైన సహాయసహకారాలు అందిస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి, వాటికోసం దరఖాస్తు చేసుకోవడంలోనూ తోడ్పడుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర కార్మిక శాఖలు, సంఘటిత, అసంఘటిత రంగాలలోని కార్మికులతో పాటు ఓలా, బ్లింకిట్, స్విగ్గి, జోమోటో వంటి అన్లైన్ ప్లాట్ ఫాం కార్మికులు, గిగ్ కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్లో నమోదు చేసుకోవాలన్నారు. అసంఘటిత రంగాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ పథకాలను చేరువ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ%-%శ్రమ్ పోర్టల్ను ప్రారంభించిందన్నారు. అన్లైన్ ప్లాట్ ఫాం కార్మికులు, గిగ్ కార్మికులు ఈ%-%శ్రమ్ పోర్టల్లో నమోదు చేసుకోవడం ద్వారా ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. తద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కల్పిస్తున్న ఆరోగ్య, సంక్షేమ, ఆర్థిక (ఎక్స్ గ్రేషియా) ప్రయోజనాలను పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈశ్రమ్ పోర్టల్ నమోదులో కార్మికులకు ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించేందుకు జిల్లా కార్మిక శాఖ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. ఈ సందర్భంగా ఈ%-%శ్రమ్ పోర్టల్లో నమోదు చేసుకున్న ఎం. పావనికి యూనిక్ ఐడి కార్డును జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అందజేశారు.స్టాల్స్ పరిశీలనలో డిఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, ఉపకార్మిక కమీషనర్ సిహెచ్ ఆషారాణి, అసిస్టెంట్ కమీషనర్ మహేష్, అసిస్టెంట్ లాబర్ ఆఫీసర్లు ఉన్నారు.

## పేదల గౌరవప్రద జీవితానికి ఎన్టీఆర్ భరోసా

**- పటిష్ట పర్యవేక్షణ, సమన్వయంతో సజావుగా పెన్షన్ల పంపిణీ**

**- సీసీఎల్ఏ, జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



పేదలకు ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రతతోపాటు గౌరవప్రద జీవితానికి భరోసా ఏర్పడుతోందని.. స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనికతకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికతో పీ4 వంటి వినూత్న విధానాలను ప్రభుత్వం అమలుచేస్తున్నట్లు రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ), ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి అన్నారు.ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా శనివారం సీసీఎల్ఏ, ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జయలక్ష్మి.. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, అధికారులతో కలిసి విజయవాడ అర్బన్ పరిధిలోని బృందావన్ కాలనీలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్డు సచివాలయ కార్యదర్శులు, ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న ప్రక్రియను పరిశీలించారు. కేటగిరీల వారీగా లబ్ధిదారులకు పెన్షన్ మొత్తం సరైనవిధంగా అందు తుందా.. లేదా? అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జి.జయలక్ష్మి మాట్లాడుతూ జూన్ 1న ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే మే 31న శనివారమే పెన్షన్లు అందించడం జరుగుతోందని.. ఎక్కడా ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఇళ్ల వద్దే అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమంలో ప్రజల సంతృప్తి స్థాయి మెరుగుపడేలా ప్రభుత్వ సేవలందించేందుకు కృషిచేస్తున్నట్లు జయలక్ష్మి వివరించారు. **పెన్షన్ల పంపిణీపై నిరంతర పర్యవేక్షణ:** కలెక్టర్ డా. జి.లక్ష్మీశఎన్టీఆర్ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద 2,27,786 పెన్షన్లకు దాదాపు రూ. 98.11 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని, క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా చూస్తున్నార న్నారు. కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎంతో కలిసి శనివారం విజయవాడ అర్బన్, సత్యనారాయణపురంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారులతో మాట్లాడి పెన్షన్లు అందుకోవడంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా, పెన్షన్ సమయానికి అందుతోందా? అని అడిగి అభిప్రాయాలు తెలుసుకున్నారు.కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, యూసీడీ పీవో పి.వెంకట నారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో అన్నదాతకు ఆరోగ్య సిరుల పంట- యోగా, ధ్యానంతో శారీరక ,మానసిక ఆరోగ్యం

**- బీఆర్టీఎస్ యోగా స్ట్రీట్లో విజయవంతంగా రైతున్నల థీమ్ యోగా**

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్.డిల్లీరావు, జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ఆరుగాలం శ్రమించి దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని సొంతం చేసుకొని ఆరోగ్య సిరుల పంటను పొందేందుకు యోగా, ధ్యాన సాధనను తమ జీవితంలో భాగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్.డిల్లీరావు, కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు.

ఆయుష్శాఖ, ఎన్టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం విజయవాడ బీఆర్టీఎస్ యోగా స్ట్రీట్లో నిర్వహించిన రైతన్నల థీమ్ యోగా యోగా కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్.డిల్లీరావు, జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు పాల్గొని రైతులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు.

ఈ సందర్భంగా డిల్లీరావు మాట్లాడుతూ గౌరవ ప్రధానమంత్రి చొరవతో భారతీయ వారసత్వ సంపద అయిన యోగా అనేక దేశాలకు చేరువ అయిందని.. ప్రపంచవ్యాప్తంగా మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలు 2015, జూన్ 21న జరిగాయని, ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రత్యేక వేడుకలు మన రాష్ట్రంలోని విశాఖలో జరగనుండటం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా సమాజంలోని ప్రతివర్గానికి యోగాను చేరువచేయాలనే ఉద్దేశంతో థీమ్ యోగా కార్యక్రమాలను నిర్వహించడం ఆనందంగా ఉందని, వీటిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకొని యోగాను జీవితాంతం ఆచరించాలని సూచించారు. రైతన్నలు తమ రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా మానసిక ఆరోగ్యం పరిపుష్టమవుతుందన్నారు. ధ్యాన సాధన, ప్రాణాయామం వంటి వాటిని ఆచరించాలని డిల్లీరావు సూచించారు.

**11వ రోజు అన్నదాతలతో యోగాంధ్ర విజయవంతం: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ యోగాంధ్ర మాసోత్సవాల్లోని 11వ రోజు కార్యక్రమాన్ని అన్నదాతలతో కలిసి నిర్వహించడం చాలా ఆనందం కలిగించిందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. హలమే బలమై స్వేదం చిందించి సేద్యం చేసే అన్నదాతలు దేహ దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతతను చేకూర్చే యోగాకు చేరువకావాలని సూచించారు. యోగాంధ్రలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రతి గ్రామం, ప్రతి పట్టణంలోనూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, బీఆర్టీఎస్ యోగా స్ట్రీట్లో థీమ్ యోగా కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు సాగుతున్నాయని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.కార్యక్రమంలో డీఎంహెచ్వో డా. ఎం.సుహాసిని, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, ఆయుష్ అధికారి డా. రామత్లేహి, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, డా. జె.సుమన్, డా. రత్నప్రియదర్శిని, రైతులు తదితరులు హాజరయ్యారు.

## రాష్ట్ర ప్రభుత్వంపై జాతీయ మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు

**కేసు డైరీ నెంబర్ 124787/xచీ/2025 గా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం మీద కేసు నమోదైంది**

**మనుషుల్ని చంపేసినా పట్టించుకోరా తెలుగుశక్తి అధినేత బి.వి.రామ్**

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వంపై జాతీయ మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేసినట్లు తెలుగు శక్తి అధినేత బి.వి.రామ్ తెలిపారు. కేసు డైరీ నెంబర్ 124787/ ఐ ఎన్/2025 గా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం మీద కేసు నమోదైంది అన్నారు. శనివారం హోటల్ మేఘాలయలో జరిగిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ తనపై దాడి జరిగి మూడు వారాలు అయినప్పటికీ పోలీసులు గాని, ప్రభుత్వం గానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వారి అనుచరులు వంద మందికి పైగా నాపై దాడికి పాల్పడ్డారు. గాజువాక పోలీసులకు పిర్యాదు చేసిన , పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లినా కేసు నమోదు చేయలేదు సరికదా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ప్రభుత్వం దృష్టి కూడా తీసుకోలేనప్పటికీ కనీసం చర్యలు తీసుకోలేదు. ఈ నేపథ్యంలో జాతీయ మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేసాను. ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని, అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడమే తప్పు అయింది. రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి భంగం కలిగింది మనుషుల్ని చంపేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.దాడిసూత్రదారి పల్లా ముఖ్య అనుచరుడు మురళి.పల్లా శ్రీనివాస్ ముఖ్య అనుచరుడు మురళి నాపై దాడికి సూత్రదారి అని, మిగతా వాళ్లని ప్రేరేపించి. పురిగొల్పి నాపై దాడి చేయించారని చెప్పారు. ప్రసాదుల శ్రీనివాస్ ప్రమేయం కూడా వుంది అన్నారు. పల్లా శ్రీనివాస తో పాటు వీరి పైన కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2019 నుండి 2024 వరకు మురళి ఎక్కడ వున్నాడు. మహానాడు అతనే నిర్వహించానని ప్రచారం చేసుకుంటున్నాడు.మురళి మీద టిడిపి డిపెండ్ అయింది అంటే సిగ్గు చేటు. ఇతను గతంలో వైసిపి కి పని చేసాడు. ఇప్పుడు టిడిపి లో వున్నాడు. ఏ పార్టీ అధికారంలో వుంటే అందులోకి వచ్చేస్తాడు అని బి.వి.రామ్ ఆరోపించారు. సోమవారం లోగా సిసి కెమెరా ఫుటేజ్ బయట పెట్టాలని, వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాను. ప్రభుత్వం పై యుద్ధం చేయబోతున్నాను. నిరంతర పోరాటం ఉంటుందన్నారు.

## వైసీపీ యువజన విభాగ జాయింట్ సెక్రెటరీ గా కరణం

ప్రజా భూమి సామర్లకోట,

వైయస్సార్ సిపి పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర యువజన విభాగ కమిటీ నియామకం జరిగింది. దానిలో సామర్లకోట కు చెందిన యువ నాయకులు కరణం భాను కు స్థానం లభించింది. ఈ మేరకు కరణం భాను ను పార్టీ అదిస్థానం యువజన విభాగ కమిటీ లో జాయింట్ సెక్రటరీ లలో ఒకరిగా నియమించింది. కాగా ఈ పదవి పట్ల భాను హర్షం వ్యక్తం చెయ్యగా సామర్లకోట పట్టణానికి చెందిన వైసీపీ నాయకులు, కౌన్సిలర్ లు భాను కు అభినందనలు తెలిపారు.

## పేరు మార్పు

**ఏలూరు జిల్లా,ఏలూరు రూరల్ మండలం, మల్కాపురం గ్రామ వాస్తవ్యులు శ్రీ జంపన వెంకట్రావు, శ్రీమతి జంపన అనూష దంపతుల ద్వితీయ కుమార్తె, చి. జంపన కోష్ణ శ్రీ (7 సం..) యొక్క పేరును జంపన ఆధ్య అని పునఃనామకరణం చేయడమైనదని ఇందు మూలంగా తెలియజేయడమైనది.**

## ఘనంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ 4 వార్షికోత్సవం

ప్రజాభూమి, జీలుగుమిల్లి



మండలంలోని ములగలంపల్లిలో వేంచేసియున్న శ్రీ వల్లి దేవ సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ 04వ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దేవాలయం అర్చకులు మాట్లాడుతూ దేవాలయం నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి గణపతి పూజ, శుద్ధి పుణ్యహవచనం ,స్వామి వారికి పంచామృతాలతో, పండ్ల రసాలతో అభిషేకాలు, మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం భక్తులచే నిర్వహించినట్లు తెలిపారు. ఆలయ గాలి గోపురానికి, ఉత్సవమూర్తులకు అభిషేకాలు, శాంతి కళ్యాణం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం భక్తులు స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ వార్షికోత్సవాన్ని గ్రామ ఆలయ కమిటీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసింది.

## ఏజెన్సీ ప్రాంతపు తారు రోడ్లకు మోక్షం!

### ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకంలో తారు రోడ్డు!

### జూన్ నెల ఆరో తారీఖున ప్రారంభంకు ఏర్పాట్లు!








ప్రజాభూమి ప్రతినిధి, జీలుగుమిల్లి

ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద రౌతు గూడెం నుండి జొన్న వారి గూడెం వరకు సుమారు 5 కోట్ల పైబడి 10.776 కిలోమీటర్ల పొడవుతో తారు రోడ్డు వేయడం కోసం గత సంవత్సరం ప్రారంభించారు. ఈ ఏడాది జూన్ నెల 11వ తారీఖున ప్రారంభోత్సవానికి ఉరుకులు పరుగులు పెడుతున్నారు. ప్రారంభం నుండి ఐదు సంవత్సరాల వరకు మెయింటినెన్స్ తో రావులపాలెం గుత్తేదారునికి అప్పగింత. 11-06-2025 నుండి10-06-2030 రోడ్డు బాగోగులు చూడవలసిన బాధ్యత ఈ కంపెనీది. నిర్దేశించిన లక్ష్యాలతో పనులు పూర్తి చేయవలసిన బాధ్యత కూడా ఈ కంపెనీలే.పనులు ప్రారంభం రౌతు గూడెం నుండి ములుగులంపల్లి, దెబ్బ గూడెం, పాములు వారి గూడెం, కమ్మ గూడెం, స్వర్ణ వారి గూడెం, మంగి శెట్టి వారి గూడెం, జొన్న వారి గూడెం వరకు ఆగమేఘాల మీద పనులు జరుగుతున్నాయి. ఆయా గ్రామాల పరిధిలో సిమెంటు రోడ్డు నిర్మాణం కోసం 2.600 కిలోమీటర్ రోడ్డు వేయవలసి ఉంది. ప్రస్తుతం తారు రోడ్డు పనులు జరుగుతున్నాయి. మిగిలిన తారు రోడ్డు తో పాటు, సీసీ రోడ్డు పనులు జరగవలసి ఉన్నాయి. సీసీ రోడ్డు కోసం రౌతు గూడెం నుండి గోదావరి ఇసుక తోలుతున్నారు. ఏది ఏమైనా అంచనాల కాటు ఇటుగా రోడ్డు వేయడంతో వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సుమారు ఐదు కలవట్లు కట్టవలసినప్పటికీ కల్వర్టులు సంగతి దేవుడెరుగు రోడ్డు బాగా అయితే అంతే చాలు అని దండ దండాలు పెడుతున్నారు. ఇటీవల ఈ రోడ్డు వేసి సుమారు 30 సంవత్సరాల పైబడి ఉంటుందని ఈ ప్రాంతపు వాసులు వాపోతున్నారు. ఏజెన్సీ ప్రారంభంలో పోసిన రోడ్డు తప్ప నేటి వరకు కూడా మోక్షం లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యంతో నెలకొని ఉన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు సంగతి పక్కన పెడితే రోడ్లకు మోసం చూపించడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణం చేయాలంటే నరక కుపానికి వెళ్ళినట్లే ఉందని వాపోయారు. ఉంటే తినొచ్చు లేకపోతే లేదు, ప్రయాణం చేయాలంటే బెంబేలెత్తేవారు ఈ ప్రాంతపు వాసులు వాపోయారు. వాహనదారులతోపాటు బాటసారిలు కూడా తీవ్ర వెయ్యి ప్రయాసలు పడవలసిన పరిస్థితి నుండి సుఖ ప్రయాణం వైపు అడుగులు వేసే పరిస్థితి నెలకొందని ఆర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వాసుపల్లి కార్యాలయంలో కృష్ణ జయంతి వేడుకలు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



సూపర్ స్టార్ కృష్ణ జయంతి వేడుకలు మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. కృష్ణ మహేష్ బాబు ఫ్యాన్స్ బుజ్జి ఆధ్వర్యంలో ఆశీలమెట్ట కార్యాలయంలో శనివారం ఉదయం వాసుపల్లి చేతుల మీదుగా కేక్ కటింగ్ చేసి స్వీట్స్ మంచిపెట్టారు. సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర కథానాయకుడు కృష్ణ నటించిన చిత్రాలు చూసి పెరిగానని, కృష్ణ అంటే తాను కూడా అభిమానిని అంటూ స్మరించుకున్నారు. ఆయన తీసిన ఎన్నో సందేశాత్మక చిత్రాలు, అల్లూరి సీతారామరాజు పాత్రలో ఆయన చేసిన నటన మంత్రముగ్ధుల్ని చేస్తుందన్నారు. డేరింగ్ అండ్ డాషింగ్ ఉన్న ఒకే ఒక్క హీరో సూపర్ స్టార్ కృష్ణ అని వాసుపల్లి గణేష్ కుమార్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోట పద్మావతి, వైఎస్ఆర్సిపి వార్డు అధ్యక్షుడు అలుపున కనక రెడ్డి, కృష్ణ ఫ్యాన్స్ వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ కార్యక్రమంలో మేడిశెట్టి బాబీ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లను పంపిణీ చేశారు.గ్రామ జనసేన నేతలు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయ కర్త మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబి),జిల్లా కార్యదర్శి పెంటకోట మోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తిరుమాలి గ్రామ అధ్యక్షులు కానూరి బ్రహ్మానందం ఆధ్వర్యంలో గ్రామంలో పలువురికి జనసేన పార్టీ క్రియా శీలక సభ్యత్వ కిట్లు పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ



సభ్యత్వాలు నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలలో గణనీయంగా పెరిగాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి దాసం శేషారావు,జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం,శంఖవరం మండల అధ్యక్షులు గాబు సుభాష్,ప్రత్తిపాడు మండల అధ్యక్షుడు రామకుర్తి కామేష్,జనసేన నాయకులు బంక కోదండరామ్,బొట్టా సత్తిబాబు, పలివెలవెంకటేష్,శంఖవరం మండల ఉపాధ్యక్షులు తలపంటి బుజ్జి,ఎం డి అధికారి ,ఎర్రా అప్పారావు,మాగాపు సత్తిబాబు,గంగిరెడ్ల మణికంత, మాగాపు వీరబాబు,ముప్ప శ్రీను ,కానూరి రాంబాబు,ప్రగడల ప్రసాద్,పడాల శ్రీను,రేలంగిమరియు జనసైనికులు పాల్గొన్నారు.

## ఏలూరులో ఘనంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం..

**34 వ డివిజన్ పాండురంగ పురం ప్రభుత్వ పాఠశాల వద్ద లబ్దిదారులకు పెన్షన్ నగదును అందజేసిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు..**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



రాష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందనడానికి ప్రస్తుతం ఇస్తున్న ఫెన్షన్లు ఒక నిదర్శనమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తమ కూటమి ప్రభుత్వం ఒకరోజు ముందుగానే లబ్దిదారులకు ఇబ్బందులు లేకుండా ఫెన్షన్ నగదు అందజేస్తోందని చెప్పారు. ఎన్టీఆర్ భరోసా ఫెన్షన్ల పంపిణీ జిల్లా కేంద్రమైన ఏలూరులో శనివారం ఉదయాన్నే ఆయన ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు తో కలిసి ప్రారంభించారు. జూన్ 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే ఫెన్షన్లు అందజేశారు. ఏలూరు 34వ డివిజన్ పాండురంగపురం ప్రభుత్వ పాఠశాల వద్ద ఎమ్మెల్యే బడేటి చంటి స్వయంగా లబ్ధిదారులకు ఫెన్షన్ల నగదు మొత్తాన్ని అందజేశారు. ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫెన్షన్ మొత్తాలను ఎందుకు వినియోగించుకుంటున్నారంటూ ఆయన ఆరా తీశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధితో పాటు సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. కూటమి నాయకులు ప్రతి నెలా 1 వ తేదీనే లబ్దిదారులకు ఫెన్షన్లు పంపిణీ చేసేందుకు కృషిచేస్తున్నారని, ఈసారి ఒకరోజు ముందుగానే ఫెన్షన్ మొత్తాలను అందజేయడం జరుగుతుందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు క్షేత్రస్థాయిలో వారితో మమేకమై సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకు కృషిచేస్తున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశల వారీగా అమలుచేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని, త్వరలోనే తల్లికి వందనం పథకాన్ని అమలుచేస్తామని, అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని స్పష్టం చేశారు. కేవలం ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలుచేస్తూ ప్రజల మనసులలో కూటమి ప్రభుత్వం సుస్థిర స్థానాన్ని స్థిరం చేసుకుంటోందని చెప్పారు. ఏలూరు నగరంలో పారిశుద్ధ్యం విషయానికి సంబంధించి ప్రజా సహకారం ఎంతో అవసరమని, ఈ విషయంలో ప్రజలు మనస్ఫూర్తిగా పాలకులు, అధికారులకు పూర్తి సహకారం అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఆర్టీసీ విజయవాడ జోన్-2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతు ప్రజల మద్దతు పూర్తిస్థాయిలో ఉన్నప్పుడే ప్రభుత్వానికి మనోధైర్యం కలుగుతుందని, దీంతో ప్రజలకు మరిన్ని మేలు జరుగుతాయన్నారు ప్రజాసంక్షేమాన్ని కోరే నాయకత్వాన్నే ప్రజలు ఆశీర్వదించాలని ఆయన సూచించారు. ప్రతిరోజూ ఉదయం ఆరు గంటల నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రజారంజక పాలన అందిస్తున్నారంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు పలువురు కార్పొరేటర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## నిడదవోలులో యుద్ధ ప్రాతిపదికన ఆర్వోబీ పనులు పూర్తిచేయాలి

**క్షేత్రస్థాయిలో ఆర్వోబీ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన మంత్రి దుర్గేష్**

**స్థానిక వ్యాపారులను, వాహనదారులతో చర్చించి సమస్యలను ఆరా తీసిన మంత్రి**

**డ్రెయిన్లలో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని ఆదేశం**

**వాహన ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని నిర్ణయం**

**ఆర్వోబీ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి, ప్రజా రవాణాకు ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని అధికారులకు ఆదేశం**

ప్రజా భూమి ప్రతినిధి నిడదవోలు





నిడదవోలు పట్టణ వాసులు సుదీర్ఘ కాలంగా ఎదురు చూస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని మంత్రి కందుల దుర్గేష్ అధికారులకు సూచించారు. శనివారం నిడదవోలు పట్టణంలో పర్యటించిన మంత్రి దుర్గేష్ స్థానిక ప్రజలు, అధికారులతో కలిసి నడుస్తూ ఆర్వోబీ పనులను, అలైన్ మెంట్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రొక్లెయిన్ పైకి ఎక్కి పనుల తీరును పర్యవేక్షించారు. స్థానిక వ్యాపారులను, వాహనదారులను అడిగి సమస్యలను ఆరా తీశారు. వర్షపు నీటికి సాధారణ మట్టి బంకమట్టిగా మారడంతో తరుచూ వాహనాలు జారుతూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, దీనికి త్వరితగతిన పరిష్కారం చూపాలని స్థానికులు కోరగా మంత్రి దుర్గేష్ స్పందించారు. ఈ సందర్భంగా డ్రెయిన్లలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించే పనులు చేపట్టాలని, కాలువల్లో పడుతున్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని తద్వారా నీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. త్వరితగతిన ఆర్వోబీ పనులు పూర్తయితే ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా రాకపోకలకు ఆస్కారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నిడదవోలు ప్రజలందరూ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఆర్ఓబీ నిర్మాణ పనులు శరవేగంగా జరిగేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.గుంతల్లో నీరు నిల్వ ఉండటం, మట్టి తవ్వకం వల్ల డ్రెయిన్లు మూసుకుపోయి నీళ్లు రోడ్లపైకి వస్తున్న పరిస్థితి కనిపిస్తుందన్నారు. గడిచిన రెండేళ్లుగా స్థానిక వ్యాపారస్తులకు, వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయని తమ దృష్టికి వచ్చిందని మంత్రి తెలిపారు. త్వరగా వర్షాలు రావడంతో పనులు నెమ్మదించాయని ఇకపై వాహన ప్రమాదాలు జరగకుండా పరిష్కారం చూపించి అరికడతామన్నారు. మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారని తెలిపారు.ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకునే ప్రాంతాల్లో పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించానన్నారు. నిల్వ ఉన్న నీరును బయటకి పంపే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రజలకు ప్రత్యామ్నాయ మార్గం చూస్తున్నామన్నారు. ఆర్వోబీ పనులు నాణ్యతతో చేపట్టాలని అధికారులను మంత్రి కందుల దుర్గేష్ ఆదేశించారు.

## పేదలకోసం పనిచేసే ప్రభుత్వం తెలుగుదేశం:ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి అమలాపురం





పేదల కోసం పనిచేసే ప్రభుత్వం తెలుగుదేశం అని పేదల సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయూడు అనచనారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడి వరంలో శనివారము పర్యటించి పేదలస్టేవల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ లిఏడాదికి రూ.34 వేల కోట్లు పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. అదేవిధంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్ల డబ్బులు అకౌంట్లో జమ చేస్తున్నామన్నారు.జూన్‌లో అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభిస్తున్నామన్నారు.నరేగా పనులు పూర్తి చేసి గ్రామాల్లో వెలుగులు నింపుతాం అన్నారు.ప్రతినెలా 1వ తేదీ నుంచి 15 వరకు దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ చేపట్టడం జరుగుతుందన్నారు.దివ్యాంగులు, వృద్ధులకు ఇంటివద్దే పింఛన్ అందజేయుడం జరుగుతుందన్నారు.రేషన్ వద్దనుకున్న వారికి డీబీటీ పద్దతిలో నగదు చెల్లింపు చేస్తామన్నారు.గత పాలకులు స్కీముల పేరుతో స్కాములు చేశారన్నారు.అధికారం చేపట్టిన 11 నెలల్లోనే కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలకు సంక్షేమం అందిస్తున్నామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. దేశంలోనే ఏడాదికి రూ.34 వేల కోట్లు పింఛన్లకు ఖర్చు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే అని, భగవంతుడు కనికరిస్తే భవిష్యత్‌లో పెన్షన్లు పెంచుతామన్నారు. అవినీతి లేని వ్యవస్థకు శ్రీకారం చుట్టామన్నారు. గత పాలకులు స్కీముల పేరుతో స్కాములు చేశారని, రాజకీయ ముసుగులో నేరాలు-ఘోరాలకు పాల్పడ్డారని అన్నారు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. తప్పు చేసే వారిని చండశాసనుడిలా వెంటాడుతానని అన్నారు. ఉపాధి హామీ శ్రామికులు రత్నమ్మ, మడికి మరియమ్మకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పింఛన్లు అందజేశారు.

భగవంతుడు కనికరిస్తే భవిష్యత్‌లో పెన్షన్లు పెంచుతాం అన్నారు. భర్త చనిపోతే భార్య కు పెన్షన్ ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారంచుట్టామన్నారు. గత ప్రభుత్వంలో భర్త చనిపోతే భార్యకు వితంతు పింఛను ఇవ్వలేదు. నేడు 71,380 మందికి రూ. 4 వేలు అందించాము. భర్త చనిపోయిన వారు అనాథగా మిగిలిపోకూడదని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం.ప్రతి ఇంటికీ పెద్ద కొడుకుగా ఉంటానని చెప్పిన మాట నిలబెట్టుకున్నాన న్నారు. ఏడాదిలో 100 రోజులు కష్టపడితే రూ. 30 వేలు వస్తాయి. నేను నెలకు రూ. 4 వేలు లెక్కన 12 నెలల్లో రూ. 48 వేలు ఇస్తున్నాను. వారికొచ్చే ఆదాయం కంటే నేనిచ్చే పింఛనే ఎక్కువని ఆయన అన్నారుతల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ రూ.15 వేలు చొప్పున జమ చేస్తాం. అన్నదాత కింద అర్హులైన ప్రతి రైతుకూ ఏటా రూ.20 వేలు ఇస్తాం. మత్స్యకారుల పొట్టగొట్టే 217 జీవో రద్దు చేశాం. మత్సకారుల సేవలో భాగంగా రూ.20వేలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. రూ.5 కే అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నాం. త్వరలో నియోజకవర్గానికో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తాం. ఇప్పటికే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ రీయింబర్స్ మెంట్ కు ఉత్తర్వులు ఇచ్చాం. పవర్ లూమ్ లకు 500, హ్యాండ్ లూమ్‌కు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాము. స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేశాము. గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయించాము. ఎస్సీ వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం సాధించామన్నారు పల్లె పండుగ కింద రూ.4,500 కోట్లు వెచ్చించి 30 వేల పనులకు శ్రీకారం చుట్టాం.



ఇప్పుడు మళ్లీ ప్రారంభిస్తున్నాం. వాట్సాప్ సేవలకు శ్రీకారం చుట్టాం. నరేగా పనులు పూర్తి చేసి గ్రామాల్లో వెలుగులు తెస్తున్నాం. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 94 పథకాలకు కేంద్రం ఇచ్చిన డబ్బులు దారి మళ్లించి రాష్ట్రాన్ని బ్లాక్ లిస్ట్ లో పెట్టే పరిస్థితి తెచ్చారు. వీళ్లు దుర్వినియోగం చేసిన డబ్బులు తిరిగి చెల్లించి కేంద్ర పథకాలు పునరుద్ధరించాం. ఈ జిల్లాకు నా మిత్రుడు బాలయోగి గుర్తొస్తాడు. అతడు మామూలు కుటుంబంలో పుట్టి లా చేశాడు. దళితుడిని పార్లమెంటు స్పీకర్ చేసిన ఘనత టీడీపీదే . టీడీపీ అన్ని కులాలు, అన్ని వర్గాల పార్టీ. 1996లో గోదావరి తుఫాను సమయంలో నేను రాజమండ్రికి సచివాలయాన్ని తీసుకొచ్చి 15 రోజులు ఇక్కడి నుంచే పనిచేశాను

ఇటీవల ఒక పాస్టర్ మరణాన్ని హత్యగా చిత్రీకరించి కొందరు విష ప్రచారం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలు, ఘోరాలు చేయడం వారికి అలవాటుగా మారింది. బాబాయ్‌ని చంపి గుండెపోటుగా ప్రకారం చేసి తెల్లారేసరికి నారాసుర రక్త చరిత్రగా చిత్రీకరించి డ్రామాలాడారు. గత ప్రభుత్వంలో టీటీడీలో కూడా అరాచకాలు చేసి ఇప్పుడు మనమేదో విఫలమైనట్టు విష ప్రచారం చేస్తున్నారు. ఒకప్పుడు హైదరాబాద్ లో మత కల్లోలాలు సృష్టిస్తే టీడీపీ వచ్చాక మత సామరస్యాన్ని కాపాడింది. రాయలసీమలో ఎన్నికలు వస్తే బాంబులు అడిగేవారు. మేమొచ్చాక ఫ్యాక్షన్ జాడ లేకుండా చేశాం. అంబేద్కర్, ఎన్టీఆర్, రంగా విగ్రహాలనూ వదలకుండా విగ్రహాల రాజకీయం చేస్తున్నారు. అటువంటి వారిని వదలం అన్నారుపల్లంకుర్రు, మూలపాడు బ్రిడ్జ్, ముమ్మిడివరం, కాట్రేని కూ. చెయ్యేరు గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేస్తాం. నియోజకవర్గంలో విద్యార్థినుల కోసం బీసీ రెసిడెన్షియల్ స్కూలు, కాలేజీ మంజూరు చేస్తున్నాను. ఇటీవల గోదావరిలో స్నానానికి వెళ్లి విద్యార్థుల మృతి బాధించింది. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల ఎక్స్ గ్రేషియా అందజేస్తామన్నారు.

## ప్రభుత్వ భవనంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ని నిర్వహించేందుకు అత్యవసర చర్యలు

### జె.అన్నవరంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పర్మినెంట్ భవనాన్ని నిర్మించాలి.....
### ఏలేశ్వరం మండలాధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం జె.అన్నవరం గ్రామంలో పీహెచ్ సి ఆసుపత్రి అద్దె భవనం లో నిర్వహిస్తున్నారు. దీని కారణంగా నిరుపయోగం గా యున్న ప్రభుత్వ భవనాన్ని ఈ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని తలంపుతో ఈ విషయాన్ని ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజాకి తెలపడంతో ఆమె వెంటనే స్పందించి ఆ భవనానికి అత్యవసర మరమ్మతులు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని సూచించడంతో ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) మండల పరిషత్ నిధులు తో సత్వర చర్యలు చేపట్టారు. ఈ భవనం అత్యసరం గా వైజాగ్ కార్లకు ప్రజలకు అవసరమైన అన్ని పనులను సత్వరం నిర్వహించి ప్రజా ప్రయోజనార్ధం ఉపయోగపడేలా స్వయంగా తానే అన్ని విషయాలలో పరిశీలిస్తూ తగిన సూచనలు చేస్తూ త్వరితగతిన ఆ భవనాన్ని అందుబాటులో తెచ్చేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగానే శనివారం జే. అన్నవరం గ్రామం లోని ఆ భవనాన్ని స్థానిక నాయకులతో సందర్శించి వారి సలహా సూచనలతో కూడా తీసుకొని మరింతగా ప్రజల సౌకర్యార్థం ఆలోచన చేసి చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తున్నామని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ తాత్కాలిక (ప్రైమరీ హెల్త్ సెంటర్) ఆసుపత్రి భవనం నిర్మాణం పనులను ఆయన నాయకులు తో కలిసి క్షుణ్ణంగా పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో జడ్డింగి అన్నవరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మందపాటి అల్రాజు బజింకల కన్నా రావు పంచాయతీ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు

## వైయస్సార్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శిగా బదిరెడ్డి గోవింద్ బాబు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో వైయస్సార్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం నగర పంచాయితీకి చెందిన బదిరెడ్డి గోవింద్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. బదిరెడ్డి గోవింద్ బాబు గత వైసీపీ ప్రభుత్వంలో ఏలేశ్వరం మండల ఇంచార్జిగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన ఏలేశ్వరం నగర పంచాయితీ 3 వ వార్డు కౌన్సిలర్ గా, ఆయన మాతృమూర్తి బదిరెడ్డి వెంకటరమణమ్మ 17వ వార్డు కౌన్సిలర్ గా పనిచేస్తూ ప్రజా సమస్యలపై గళమెత్తుతూ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనపై నమ్మకంతో ఉంచి తనకి ఈ పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నమ్మకాన్ని పూర్తి గా నిలబెట్టి ఆ పదవికి తాను న్యాయం చేస్తానని తెలిపారు . తనకి ఈ అవకాశం కల్పించిన జిల్లా పార్టీ అధ్యక్షుడు దాడిశెట్టి రాజాకి, పి ఎ సి సభ్యుడు ముద్రగడ పద్మనాభం కి, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇంచార్జి ముద్రగడ గిరిబాబుకి కృతజ్ఞతలు తెలియచేస్తునన్నారు. తమ అభిమాన నాయకుడు బదిరెడ్డి గోవిందు బాబుకి వైయస్సార్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో బదిరెడ్డి గోవిందు బాబుకి పార్టీ పదవి లభించడంతో ఆ పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తూ గోవింద్ బాబు కి శుభాకాంక్షలు తెలిపారు

## వైసీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శిగా అడపా సోమేష్

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న పలువురు క్రియాశీలక కార్యకర్తలను గుర్తించి వారికి పార్టీ అనుబంధం సంస్థల్లో భాగస్వామ్యం కల్పిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్రెడ్డి పదవుల నియామకపు ఉత్తర్వులు జారీ చేసారు. దీనిలో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం, శంఖవరం మండలం కత్తిపూడి గ్రామానికి చెందిన అడపా సోమేష్ ను రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పదవిలో నియమించారు. ఈ నియామకంతో పార్టీ శ్రేణుల్లో మరింత చైతన్యం, ఉత్సాహం నింపినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. వైసీపీలో కష్టించి పని చేసే ప్రతి కార్యకర్తకి తగిన సమయంలో గుర్తింపు దక్కుతుందని అనడానికి అడపా సోమేష్ ఆదర్శంగా నిలుస్తారని పేర్కొంటున్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శిగా నియమించిన పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డికి, జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజాకి, పిఎసి సభ్యుడు ముద్రగడ పద్మనాభంకి, నియోజకవర్గ ఇంచార్జి ముద్రగడ గిరిబాబుకి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేయడానికి విశేష కృషి చేస్తానని అడపా సోమేష్ ఈ సందర్భంగా తెలిపారు.

## రాష్ట్రస్థాయి జూనియర్స్ బాక్సింగ్ పోటీలలో కాకినాడ జిల్లాకు ఆరు పథకాలు సాధించిన బాలికలు





ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం నుండి రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల బాక్సింగ్ పోటీల్లో ఓవర్ ఛాంపియన్షిప్ లో కాకినాడ జిల్లా రెండో స్థానంలో నిలిచింది ఈరోజు విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్స్ బాలికల బాక్సింగ్ పోటీల్లో జే ఐశ్వర్య సూరి దీపిక సిల్వర్ మెడల్. పి మహాలక్ష్మి సిల్వర్ మెడల్. యల్. లాస్య సిల్వర్ మెడల్. కాకడ. హర్షిని బ్రాంజ్ మెడల్. సిహెచ్ శ్వేత హన్సిక బ్రాంజ్ మెడల్. ఎల్. రిషిక బ్రాంజ్ మెడల్ సాధించారు ఈ సందర్భంగా కాకినాడ జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ బి శ్రీనివాస్ కుమార్ ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు కే పద్మనాభం. ద్రోణ చార్య అవార్డు గ్రహీత ఐ వెంకటేశ్వరరావు అభినందించినట్లు కోచ్ లక్ష్మణరావు తెలిపారు

## ఒక్కరోజు మున్సిపల్ చైర్ పర్సన్ 5వ వార్డు కౌన్సిలర్ బొజ్జ రామయ్య

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం నియోజవర్గం అతను ఒక సీనియర్ కౌన్సిలర్ ఎన్నో ఏళ్ల నుండి తనని నమ్ముకున్న ప్రజల పక్షాన నిలబడిన ఒక మహోన్నత వ్యక్తిత్వం గత 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఐదుసార్లు కౌన్సిలర్ గా ఎన్నికైన పట్టణానికి చెందిన సుపరిచితుడు బొజ్జ రామయ్య అనే పెద్దకాపు 5వ వార్డు కౌన్సిలర్ గా విధులు నిర్వహిస్తున్నారు. రాజకీయ కురువృద్ధుడైన రామయ్య గౌరవార్థం నేడు పిఠాపురం చైర్ పర్సన్ గండేపల్లి సూర్యవతి రామారావు మరియు సభ్యుల మద్దతుతో ఒకరోజు మున్సిపల్ చైర్మన్ గా వ్యవహరించేందుకు అధికారం జారీ చేశారు. ఎన్నో ఏళ్ల నుండి రాజకీయాల్లో నిస్వార్థంగా పనిచేస్తున్న రామయ్య సేవలను కొనియాడుతూ అతనిని అభినందించి పలువురు కౌన్సిలర్లు మరియు వైసీపీ నాయకులు మరియు రామయ్య కుటుంబ సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్పర్సన్, వార్డ్ కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనల ప్రకారం పౌరసరఫరాల డిపోలు ప్రజలకు సేవలు అందజేయాలి...

### చైర్ పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సూచించిన ప్రకారమే పౌరసరఫరాల డిపోలు పనిచేయాలని నగర పంచాయతీ చైర్ పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య సూచించారు. ప్రత్తిపాడు శాసనసభ్యులు వరుపుల సత్య ప్రభ రాజా సూచనల మేరకు శనివారం ఏలేశ్వరం నగర పంచాయతీ కార్యాలయం చైర్మన్ సాంబార్ లో డిపో డీలర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అలమండ మాట్లాడుతూ ఇప్పటివరకు వాహనాలపై సరఫరా చేసిన బియ్యాన్ని డిపోలో సప్లై చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి పౌరసరఫరాల డిపో డీలర్లు ప్రజలకు ఉన్న మధ్య దూరాన్ని తొలగించవచ్చు అన్నారు. తమ విధులకు హాజరవుతున్న డీలర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఏలేశ్వరం నగర పంచాయతీ



పరిధిలో 14 డిపోలు ఉండగా ఆయా డీలర్లకు పలు సూచనలు సలహాలు ఈ సందర్భంగా వారు సూచించారు. పేదలకు బియ్యాన్ని అందించే పౌరసరఫరాల డిపోలు సేవా తత్పరత కలిగి అంకిత భావంతో పనిచేయాలన్నారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో డిపో డీలర్లకు కార్డు హెూల్డర్లకు సంబంధం బాంధవ్యాలు దూరమయ్యాయని వాటిని మరలా పునరుద్ధరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ప్రభుత్వం సూచించిన ఒకటవ తేదీ నుంచి 15వ తేదీ వరకు పౌర సరఫరాల డిపోలు తప్పనిసరిగా పనిచేయాలన్నారు. 12 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి ఎనిమిది గంటల వరకు విధిగా డిపోలు తెరిచి ఉంచాలన్నారు. ప్రత్యేక అవసరాలు గల వారికి, 65 సంవత్సరాల పైబడిన వృద్ధులకు తమ ఇంటి వద్దకే రేషన్ అందించే బాధ్యతను డిపో డీలర్లు తీసుకోవాల్సిఉందన్నారు. ప్రతి ఒక్కరికి రేషన్ సరుకులు అందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అలమండ చలమయ్య, తొండారపు రాంబాబు, కార్యకర్తలు గునాపు అప్పలరాజు, జామి ఆదినారాయణ, రౌతు సుబ్బారావు, పైల శ్రీధర్, పాల్గొన్నారు.

## ప్రజా సామాజిక భద్రత కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ఉత్తర కంచిలో వృద్ధులకు వికలాంగులకు ఒంటరి మహిళలకు పింఛన్లు పంపిణీ చేసిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ లో భాగంగా శనివారం ప్రత్తిపాడు మండలం, ఉత్తరకంచి గ్రామంలో వృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా పాల్గొని లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఆమె స్వయంగా కలుసుకొని పింఛన్లు



సకాలం లో అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. జూన్ నెల 1 వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందు గానే పింఛన్లు పంపిణీ చేసేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందని, మన



ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల ఎన్డీయే కూటమి శ్రేణులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర 2025 వారోత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ మరియు మున్సిపల్ శాఖ సిబ్బందితో యోగాసనాలు



ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో యోగాంధ్ర 2025 వారోత్సవాల్లో భాగంగా పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు మున్సిపల్ కమిషనర్ కనకారావు ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్ వారి సిబ్బందికి, మున్సిపల్ సిబ్బంది వారికి పిఠాపురం యోగా గురువు వనం సత్యప్రియ యోగా శిక్షణ ఇవ్వడం జరిగింది. యోగా చేయడం వల్ల ఉపయోగాలు చెబుతూ వారిచే యోగా చేయించడం మరియు యోగా ఆసనాలు వేయడం జరిగింది. ఉప్పాడ సెంటర్ వరకు యోగా ర్యాలీ తరలి వచ్చి, ఉప్పాడ సెంటర్లో




మానవహారం నిర్వహించి, ప్రజలలో యోగా వలన ఉపయోగాలు చెబుతూ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ కనకారావు, పిఠాపురం టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మణికుమార్, పిఠాపురం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్.కె బాషా, యోగా గురువు వనం సత్యప్రియ, మరియు పోలీస్ సిబ్బంది మున్సిపల్ శాఖ సిబ్బంది యోగా కోచ్ లు వెంకట్, స్నిగ్ధ, యోగా విద్యార్థులు ప్రజలు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు నియోజకవర్గంలో పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి..

### నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి కృషి చేయాలని...
### యువతకు ఉద్యోగ భద్రత ఏర్పాటు చేయాలని....
### సాగు తాగు నీటి కి సౌకర్యానికి ప్రత్యేక తీసుకోవాలని...
### రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు విన్నవించిన
### ప్రత్తిపాడు నియోజకవర్గ ఎన్నికలలో విశేష కృషి జరిపిన రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యదర్శి మీసాల రాజు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం.




ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా పనిచేసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మీసాల రాజు కడపలో జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడులో పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలుసుకొని నియోజకవర్గ అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. నియోజకవర్గంలో రవాణా సౌకర్యానికి ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లా వై రామవరం అడ్డతీగల రాజవొమ్మంగి కోయ్యూరు ఏజెన్సీ ప్రాంతాల నుండి ఏలేశ్వరం మండల కేంద్రానికి ప్రజలు అనేక అవసరాలు తీర్చుకునేందుకు వస్తూ ఉంటారని అయితే రాజవొమ్మంగి మండలం నుండి వయా జడ్డంగి అన్నవరం గ్రామం వరకు అలాగే అడ్డతీగల మండలం తిమ్మాపురం గ్రామం నుండి ఏలేశ్వరం మండలం రమణయ్యపేట వరకు అస్తవ్యస్తంగా ఉన్న ఆర్ అండ్ బి రహదారి కొరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంతేకాక నియోజకవర్గంలో ఉన్న ప్రత్తిపాడు శంఖవరం రౌతులపూడి మండలాలలో ఉన్న ప్రధాన రహదారులతో పాటు గ్రామాలకు వెళ్లే రహదారులు కూడా గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యంతో గోతులు భయం అయ్యుండి అనేక ప్రమాదాలకు ప్రజలు గురవుతున్నారని ఆ లోటును భర్తీ చేస్తూ నియోజకవర్గంలో ఉన్న అన్ని రహదారులను నూతనంగా ఏర్పాటు చేయాలని మీసాల రాజు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఈ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని చర్యలు చేపట్టాలని కోరారు. అదే విధంగా నియోజకవర్గంలో ఉన్న చంద్రబాబు నాయుడు సాగర్ ఏలేరు జలాశయం సుబ్బారాయుడు సాగర్ పంపానది ప్రాజెక్టులను ఆధునికరించి ఆయా ప్రాజెక్టుల పరిధిలో ఉన్న వ్యవసాయ భూములకు సాగునీటి అందించేందుకు చానల్ను అభివృద్ధి చేయాలని, ఈ నియోజకవర్గంలో ఉన్న ఖనిజ సంపద పై ప్రత్యేక శ్రద్ధ వహించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ భద్రతను కల్పించే చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ప్రత్తిపాడు నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ప్రత్యేకంగా వినతి చేసినట్లు మీసాల రాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## సగడుగుల బాబురావు మాస్టారి పదవి విరమణ సన్మాన మహోత్సవంలో పాల్గొన్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట మండలం మామిడాడ గ్రామానికి చెందిన పసగడుగుల బాబురావు మాస్టారు విరమణ సన్మాన మహోత్సవం మామిడాడ గ్రామంలో ఘనంగా జరిగింది. జిల్లా యుటిఎఫ్ నాయకులు పడాల వీర వెంకట సత్యనారాయణ (పి వీ మాస్టర్) అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు నెంబర్ జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై పదవీ విరమణ చేసిన ప్రధానోపాధ్యాయులు బాబురావు దంపతులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ఎంతోమంది విద్యార్థులను డాక్టర్ల గాను, ఇంజనీర్లుగాను, లాయర్లుగాను కీర్తిని ఘనత బాబురావు మాస్టర్ కి చెందుతుందని ఏలేశ్వరం మండలం తిరుమలి ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పదవి విరమణ చేసిన బాబురావు మాస్టారుకుటుంబానికి మా కుటుంబానికి తరతరాలుగా అవినాభావ సంబంధం ఉందని వీరి తండ్రి అప్పారావు నాకు చిన్ననాటి నుంచి అనేక విషయ పరిజ్ఞానాన్ని అందించారని అదేవిధంగా బాబురావుకి నాకు ఈ 30 ఏళ్ల అనుబంధం ఎప్పుడు ఏది కోరుకోలేదని తెలియజేశారు. పదవీ విరమణ అనంతరం వారి నాన్నగారి ఏర్పాటు చేసిన ఆశ్రమాన్ని మరింత అభివృద్ధి చేసి దీనజనులకు సేవలందించాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయ మిత్రులు, బంధువులు, స్నేహితులు, సన్నిహితులు బాబురావు మాస్టాన్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జగ్గంపేట, ఏలేశ్వరం ఎంఈఓ లు ఆర్ స్వామి, ఏ అబ్బాయి, తిరుమలి సర్పంచ్ సూతి వీరప్రసాద్, తిరుమాలి గ్రామ పెద్దలు సూతి బూ రయ్య, మామిడాడ ఎంపీటీసీ వేగి రామకృష్ణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు తోలేటి సూర్యనారాయణ, కో న బాబురావు మల్లి శాల, ఏలేశ్వరం యుటిఎఫ్ నాయకులు జె సోమరాజు తదితరులు పాల్గొన్నారు.



## 20, 21, 22 వార్డుల జగ్గయ్య చెరువు ప్రజల సౌకర్యార్థం రేషన్ షాపు ఏర్పాటు కోసం దరఖాస్తు

ప్రజా భూమి ప్రతి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం జగ్గయ్య చెరువు 20, 21, 22 వార్డుల ప్రజలు జగ్గయ్య చెరువు ప్రజల సౌకర్యార్థం రేషన్ షాపు ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకుంటున్నామని,సుమారు 30 సంవత్సరాలుగా పిఠాపురం మున్సిపాల్టీ పరిధిలోని జగ్గయ్య చెరువులో గృహాలు నిర్మించుకుని నివసిస్తున్నాము.ఇప్పటికి సుమారు 5600 గృహాలు,250 అపార్ట్ మెంట్ ఫ్లాట్ లలో నివసిస్తున్నాము.జగ్గయ్య చెరువు కాలనీ పరిధిలో 20, 21, 22 మున్సిపల్ వార్డులు వున్నవి. సుమారు 2వేల వరకు రేషన్ కార్డుల లబ్ధిదారులు వున్నారు. కానీ మా వార్డుల పరిధిలో ఒక్క రేషన్ దుకాణము కూడా లేదు. ఇక్కడి ప్రజలు సుమారు మూడు కిలోమీటర్ల దూరములోని నూకాలమ్మ గుడి, కృష్ణుడి గుడి సెంటర్, పప్పుల వీధి, గాలిగంగాలమ్మ గుడి వీధి వెలమ పేట, తదితర ప్రాంతాలకు వెళ్లి రేషన్ తెచ్చుకునే పరిస్థితి వుంది. వృద్ధులు, మహిళలు రేషన్ తెచ్చుకోవాలంటే ఆటో, రిక్షాకు సుమారు వందరూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది. వేసవి, వర్షాకాలాల్లో రేషన్ తెచ్చుకోడానికి చాలా ఇబ్బంది అవుతోంది.సుమారు అయిదు సంవత్సరాల క్రితం కాలనీ వాసులు ఏలిన వారికి దరఖాస్తు చేసుకోగా కొత్త రేషన్ దుకాణం మంజురు చేసినారు. కానీ ఈలోగానే ఎండీయూ వాహనాలు రావడంతో రేషన్ దుకాణం ఏర్పాటు కార్యరూపం దాల్చలేదు.కావున ఏలిన వారు మాపై దయ వుంచి జగ్గయ్య చెరువులోని రేషన్ కార్డు లబ్ధిదారులు, గృహాలను దృష్టిలో వుంచుకుని జగ్గయ్య చెరువుకు రెండు రేషన్ దుకాణాలు మంజూరు చేయవల్సిందిగా కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో బాలేపల్లి రాంబాబు,వార్డు కౌన్సిలర్ బండి రవి,వార్డు కౌన్సిలర్ కావాడి పోశయ్య ,పోలిశెట్టి చంద్రశేఖర్, గాది కోటేశ్వరరావు సూరంపూడి బాలు, గెద్దాడ కిషోర్ దుర్గ,వట్టూరి సతీష్ కుమార్ జగ్గయ్య చెరువు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లభించిన ఘనస్వాగతం

ప్రజాభూమి అమలాపురం



అంబెద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలో పర్యటించేందుకు శనివారం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కు ఘనస్వాగతం లభించింది. జిల్లా కుచెందిన అధి కారులు పార్టీ శ్రేణులు హెలిపాడ్ వద్ద బారీ స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అదనపు ఎస్ పి బి కృష్ణారావు జాయింట్ కలెక్టర్ టి నిశాంతి జిల్లా ఇన్ చార్జి మంత్రి అచ్చెన్నాయుడు కార్మిక మంత్రి వాసం శెట్టి సుబాష్ పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల బుచ్చి బాబు అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వర రావు రాజోలు ఎమ్మెల్యే దేవ ప్రసాద్ గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కొత్తపేట ఎమ్మెల్యే బందారు సత్యానందరావు పార్టీ ఎం ఎల్ సి పి రాజసేఖరం భూపతిరాజు చైతన్యరాజు చిక్కాల రామచంద్రరావు రెడ్డి సుబ్రహ్మణ్యం మెట్ల రమణబాబు అల్లాడిస్వామినాయుడు. సర్పంచ్ దొరబాబు పార్టీ శ్రైణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం చెయ్యేరులో ఉపాధి కూలీలచే తొమ్మిది లక్షల ఎనభై ఎనిమిది వేల రూపాయల అంచనా వ్య యంతో పూడిక తీసిన చెరువు పనులను పరిశీలించేందుకు వెళ్లారు. అనంతరం ప్రజావేధిక లో పాల్గొన్నారు.

## హాసన్ బాధ లో ఘనంగా అహల్యాభాయి ఓల్కర్ జయంతి

ప్రజాభూమి, రామచంద్రపురం.



రామచంద్రపురం మండలం హాసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో అహల్యాభాయి ఓల్కర్ 300 జ్యోతిని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శనివారం కేంద్ర –రాష్ట్రాల భారతీయ జనతా పార్టీ నాయకులు, ప్రధాని మోడీ పిలుపు మేరకు రామచంద్రపురం మండలం హాసన్ బాద గ్రామంలో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో పుణ్యశ్లోక అహల్యా భాయి ఓల్కర్ 300 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అహల్యా భాయి గురించి సర్పంచ్ మాట్లాడుతూ 31 మే 1725 లో చౌడి గ్రామం మహారాష్ట్రలో జన్మించి చిన్న వయస్సులోనే వివాహం చేసుకుని భర్తను కోల్పోయిన ఆమె అపారమైన తెలివితేటలను,ధర్మ నిష్టను గమనించిన ఆమె మామ ఆమె మీద గౌరవంతో రాజకీయంగా, సైనికంగా శిక్షణ ఇచ్చి రాజ్య పరిపాలనలో భాగస్వామిని చేశారని,1767 సం! నుండి 1795 సం! వరకు ఇండోర్ రాజ్య మహారాణిగా పరిపాలించిన ఆమె పరిపాలనలో సమతా, న్యాయం,ప్రజా సంక్షేమం ప్రధాన లక్ష్యాలుగా కొనసాగేవని,ఆమె పరిపాలన కాలం సువర్ణ యుగం అని సర్పంచ్ కొనియాడారు.భారతదేశ వ్యాప్తంగా ఎన్నో దేవాలయాలు నిర్మించి ఎందరికో ఆదర్శ ప్రాయురాలైన అహల్యా భాయి జయంతి ఉత్సవాలు జరుపుకోవడం మనందరి బాధ్యతని సర్పంచ్ ఈసంధర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాసన్ బాద గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో జూన్ 4వ తేదీన వెన్నుపోటు దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

### వైసిపి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్సీపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు మాజీ మంత్రి తూర్పుగోదావరి జిల్లావై సి పి అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాల్ కృష్ణ ఆధ్వర్యంలో జూన్ 4 వ తారీఖున జరగబోయే వెన్నుపోటు దినోత్సవం పోస్టర్ లాంచింగ్ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ , మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు , మాజీ ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్ పర్సన్ మేడపాటి షర్మిళ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు

ప్రజా భూమి ప్రతినిధి కొత్తపేట



కొత్తపేట మండలం వాడపాలెం,వానపాలెం గ్రామాల్లో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో పింఛనుదారులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఒకటవ తేదీన సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.అదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనకు ముందు చూపుని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు. పెన్షన్ పొందిన లబ్ధిదారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యానందరావుని ఆశీర్వదించారు. తెలుగుదేశం ప్రభుత్వం పది కాలాలపాటు వర్ధిల్లాలని వారి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## కలుషిత తాగునీటితోఅనారగ్యానికి గురవుతున్న ప్రజలు పట్టించుకోని అధికారులు

### ఉద్యమానికి సిద్ధం అంటున్న నాయకులు

ప్రజాభూమి అమలాపురం





అంబెద్కర్ కోనసీమ జిల్లాలో అమలాపురం నుండి ఎస్.యానం వరకు ఉన్న ప్రధాన పంటకాలువ కలుషితమవుతుందని సవరప్పాలెం కిత్తన చెరువు సమనస గోపవరం యస్ యానం సరిపల్లె చల్లపల్లి కూనవరం గ్రామల ప్రజలు ఆందోళన వ్యక్తం చేసారు. పంటకాలువ ద్వారా ప్రవహించే నీరు చల్లపల్లిలోని ప్రధాన రక్షిత మంచినీటి టాంక్ కు వెళుతుందని ఈనీటినే 14 హేబిటేషన్ గ్రామాలకుసరఫరాచేస్తున్నారనిఈనీటిని త్రాగుతు న్నందున రోగాల బారీన పడి ప్రాణాలు కోల్పోతున్నారని ఆయా గ్రామాలు వారు ఆచేదన చెందుతున్నారు.అంతే కాకుండా రెడ్డిపల్లి కామనగరువు సమనసరంగాపురం విలసవిల్లి వన్నెచింతలపూడిచిందాడ గరువు గ్రామా లకు ఆర్డబ్ల్యూఎస్ వారు జలజీవన్ మిషన్ ద్వారా లక్షలాది మంది ప్రజలకు రక్షిత మంచినీటి నీ అందిస్తున్నారు. ఈ పంటకాలువల్లోకి ఆర్ అండ్ బి రోడ్డు ల క్రిందనుండి పైపులు పెట్టి గృహ యాజమానులు, అపార్ట్మెంట్ల సముదాయాలు, వ్యాపారులు డ్రైనేజీ మురుగు సెప్టిక్ ట్యాంక్ అవుట్ లెట్ పైపులు పెట్టి ఆక్వా వ్యర్థాలు యాదేచ్చ గా కాలువలోకి వదిలేస్తు కలుషితం చేసి ప్రజా రోగ్యాన్ని దెబ్బతిస్తున్నా రెవిన్యూ, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి. పంచాయతీ రాజ్, అమలాపురం రూరల్ పోలీసులు ఉప్పలగుప్తంపోలీసులు అధికారులు నిమ్మకు నీరెట్టినట్టు చూస్తున్నారు. ఎన్నిసార్లు సార్లు పిర్యాదు చేసినా పట్టించుకొన్న దాకలాలు లేవు. 20సంవత్సరాల క్రితం ప్రారంభం అయిన ఈ దుర్మార్గం నేటికీ పతాక స్థాయి కి చేరింది. ఈ సాగు నీటి కాలువలు ఉద్దేశ్యపూర్వకంగా కలిసితం అయ్యిన కారణం గా సవరపాలెంలో గతనాలుగసంవత్సరంలో క్యాన్సం కారణంగానలుగురుమృతిచెందారు. గ్రామాలలో కనీసం 20మంది కిడ్నీ, లివర్, బి.పి సుగర్ క్యాన్సర్ వంటి దీర్ఘాకాలిక వ్యాధులకు తో బాధపడుతూ మరణిస్తున్నారు. “స్వచ్ఛ భారత్,”క్లీన్ %ల% గ్రీన్ మొదలైన కార్యక్రమా లపై అధికారులు ఎవరికి శిత్తశుద్ధి లేదు. ప్రజలు కూడా నాకు ఎందుకులే అనే స్థాయి కి వచ్చేసారు. నీటిని ఉద్దేశ్యపూర్వకంగా కలిసితం చేసినవారి పై చట్ట పరమై చర్యలు తీసుకోవాలని కొని ప్రజారోగ్యాన్ని కాపాడవాలిసిందిగా కోరుతు న్నారు. ఎన్నిసార్లు పత్రికా ముఖంగా తెలియజేసిన అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేసారు. కాలవ లు కట్టివేసినందున పంట కాలువలకు నీరు విడుదల చేయకముందే పైపులను తొలగించవలసిందిగా వారు కోరుతున్నారు. ఈ సందర్భంగా జనసేన రైతు నాయకుడు అయితాబత్తుల ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఇదే పంట కాలువపై ముప్పది అయిదు వేల ఎకరాల పంటభూములకుసాగునీరుఅందుతుందని కలుషితమైన నీటితో పంటచేలు కలుషితమై పోతున్నాయని పశు వులు కూడా ఇదే నీటిని త్రాగి రోగాల బారిన పడుతున్నా యన్నారు. స్పందనలో ఫిర్యాదు చేసామన్ అధికారులు స్పందించక పోతేఉద్యమం చేపట్టవలసి ఉంటుంద`న్నారు. అధికారులు స్పందన కోసం వేచి చూస్తున్నామని అధికారులు పట్టించుకోకపోతే డిప్యూటీ సీఎంపవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లనున్నట్టు ఉమామహేశ్వరరావు తెలిపారు .కాలువలకు నీరు విడుదల కాకముందే వెంటనే అధికారులు చర్య తీసుకోవాలని డిమాండ్ చేసారు .

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల కార్యక్రమంలో జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. ఇర్రిపాక గ్రామంలోని రామిశెట్టి నూకరాజు కు హెల్త్ పెన్షన్ 15000 రూపాయలు వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో పింఛనుదారులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి ఒకటవ తేదీన సెలవు దినం వస్తే ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.అదే చంద్రబాబు నాయుడు పరిపాలనకు ముందుచూపుని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు.కూటమి వచ్చిన తర్వాత వృద్ధులకు వితంతువులకు 4000 పెంచి దివ్యాంగులకు 3000 నుండి 6000, 15000 వరకు పెంచి అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు వీరి పాలిట దేవుడయ్యారని ఈరోజు అందరూ ఈ డబ్బులతో సంతోషంగా జీవిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంతం సత్యనారాయణ, జ్యోతుల సత్యమూర్తి, పంచాయతీ సెక్రెటరీ రాజన్ రాజు, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న50 % సబ్సిడీతో పశువుల దాణా రైతులకు అందజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట




జగ్గంపేట మండలం ఇర్రిపాక రైతు భరోసా కేంద్రంలో రైతులకు మేలు రకమైన పశువుల దానా పంపిణీ చేసిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నాలుగు టన్నుల దాన ఇర్రిపాక గ్రామానికి మొత్తం 15 మంది పాడి రైతులకు అందించడం జరిగింది. పంతం బాబు,చీపురుపల్లి నాయుడు,మగపు గంగరాజు,గొర్రిపాటి సత్యనారాయణ,గొర్రిపాటి భాస్కర్,పిండి మహేష్,లావుడు అప్పారావు,మగపు లక్ష్మి,పిండి వెంకటేశ్వరావు. తదిత రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాడి రైతులకు మేలు రకమైన దాణాను 50% సబ్సిడీతో అందించడం జరుగుతుంది.1110/– రూపాయల ధర కలిగిన 50 కేజీల దానాను 50% సబ్సిడీతో అంటే కేవలం 555 /– రూపాయలు రైతు చెల్లించినచో 50 కేజీల దానను అందించడం జరుగుతుంది అన్నారు ఒక్కొక్క రైతుకు మూడు పశువులకు గరిష్టంగాను నెలకు 150 కేజీలు అదే మూడు నెలలకు గాను 450 కేజీలు దానాను బుక్ చేసుకోవచ్చును రైతులకు పాడి రైతులు భారత్ పసుధాన్ యాప్ నందు నమోదై ఉండవలెను. పశువులకు చెవిపోగులు వేసి ఉండవలెను, టీకాలు సకాలంలో వేయిస్తున్న పశువులు అర్హత కలిగి ఉండును.ఎస్సీ ఎస్టీ మరియు తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న పాడి రైతులు అర్హులుఅన్నారు.పాడి పశువులను కలిగిన రైతు గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్లి పశువుల దానను బుక్ చేసుకొనవచ్చును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## యోగేంద్ర ప్రదేశ్ ప్రచార కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటేశ్వర్లు విశేష కృషి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి డాక్టర్ కె. వెంకటేశ్వరావు వైద్య అధికారులు, సిబ్బందితో స్థానిక డీ ఎమ్ హెచ్ వో కార్యాలయము యోగాంధ్ర కార్యక్రమం పై శనివారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యోగాంధ్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా అందర్నీ భాగస్వామ్యం చేయడానికి ఏర్పాటు చేయబడిన ప్రత్యేక డ్రైవ్ లో తేదీ గత మే 28వ తేదీన రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజీ ట్రంక్ రోడ్డు యందు నిర్వహించిన శిక్షణకార్యక్రమానికి సుమారు 1000 మంది అంగనవాడి టీచర్లు మరియు ఆరోగ్య కార్యకర్తలు, హెల్త్ స్టాఫ్ హాజరైనారు. శుక్రవారం జరిగిన ఆర్ట్స్ కాలేజ్ ట్రంక్ రోడ్డు నందు నిర్వహించిన శిక్షణ కు విచ్చేసిన జిల్లా నుంచి డాక్టర్స్ మరియు ఆరోగ్య కార్యకర్తలు ,కమ్యూనిటీ ఆఫీసర్స్, ఎం ఎల్ హెచ్ పి లు మరియు ఆశాలు మొత్తం 1500 సుమారుగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు . అలాగే జూన్ 6వ తేదీ గురువారం ఆర్ట్స్ కాలేజ్ ట్రంకు రోడ్డు యందు నిర్వహించే యోగాంధ్ర శిక్షణా కార్యక్రమానికి జిల్లా హెల్త్ స్టాఫ్ అందరు ముఖ్యం గా ఏ ఎన్ ఎం లు ఆశా వర్కర్లు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా తెలియజేసారు.

## జిల్లా లో కార్మిక చట్టం ప్రకారం 17 కేసులను నమోదు చేసి రూ.96,118/- మేర పరిహారం చెల్లింపు...

### బాల కార్మికుల గుర్తింపు కొరకు జూన్ 30 వరకు ప్రత్యేక డ్రైవ్

### నోడల్ ఆఫీసర్, జిల్లా రెవిన్యూ అధికారి.టి. సీతారామ మూర్తి.

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పు గోదావరి జిల్లాలో కార్మిక చట్టం ప్రకారం 17 కేసులను నమోదు చేసి రూ.96,118/– సొమ్మును పరిహారం గా కార్మికులకు ఇప్పించుట జరిగిందని నోడల్ ఆఫీసర్, జిల్లా రెవిన్యూ అధికారి టి. సీతారామ మూర్తి అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లో డిఆర్ఓ ఛాంబర్లో వివిధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామమూర్తి మాట్లాడుతూ బాల మరియు కౌమార కార్మికుల (నిషేధం మరియు నియంత్రణ) చట్టం, 1986 లోని నిబంధనల అమలు కొరకు వివిధ శాఖల డిపార్ట్మెంట్స్ సహకారముతో జిల్లా టాస్క్ ఫోర్స్ పని చేస్తుందన్నారు. జిల్లా టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతీ బుధవారం కార్మిక శాఖ అధికా రులు ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహిం చడం ద్వారా జిల్లలో బాల కా ర్మికుల సంఖ్య గణనీయముగా తగ్గిందని మరియు గత రెండేళ్లుగా తనిఖీలు నిర్వహించి, 28 వృత్తులు మరియు ప్రక్రియలలో ఉల్లంఘనలు గుర్తించి చట్టాన్ని అతిక్రమించిన యజమానులపై సంబంధిత కోర్టులలో ప్రాసిక్యూషన్ లు ఫైలు చేశా మన్నారు. కనీస వేతనముల చట్టం, 1948 క్రింద వేతనాల తేడాల ను గుర్తించి 17 కేసులను నమోదు చేసి రూ.96,118/– లను పరిహారంగా కార్మికులకు ఇప్పించుట జరిగిందని తెలిపారు.

బచ్పన్ బచావో ఆంధోలన్, విజయవాడ, కమీషనర్, కార్మిక శాఖ, విజయవాడ వారి ఆదేశముల మేరకు జూన్ 1 నుంచి జూన్ 30 వ తేదీ వరకు జిల్లా టాస్క్ ఫోర్స్ డి.టి.యఫ్.ఆధ్వర్యంలో బాల కార్మికుల గుర్తింపు కొరకు ప్రత్యే క డ్రైవ్ ను నిర్వహించను న్నట్లు సహాయ కార్మిక కమీషనర్ బీఎస్ఎమ్ వలి తెలిపారు.ఈ సమావేశం లో సహాయ కార్మిక కమీషనర్, బి.యస్. యం. వల్లీ, జిల్లా టాస్క్ ఫోర్స్ (డి.టి.యఫ్.) సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం పోస్టర్ ను ఆవిష్కరించిన అమలాపురం పార్లమెంటరీ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి

ప్రజా భూమి ప్రతినిధి ఆలమూరు




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జూన్ 4వ తేదీన తలపెట్టిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం యొక్క పోస్టర్ ను కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం చెముడులంక గ్రామంలో వైసిపి పార్టీ కార్యాలయం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి ఆవిష్కరించారు. ముందుగా ఆలమూరు మండలం చెముడులంక గ్రామం విచ్చేసిన విజయలక్ష్మి కి ఆలమూరు మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం విజయలక్ష్మి మాట్లాడుతూ జూన్ 4వ తేదీన జరిగే వెన్నుపోటు దినం కార్యక్రమానికి అమలాపురం పార్లమెంట్ లో నియోజకవర్గ స్థాయిలో వైసీపీ శ్రేణులు తరలిరావాలని విజయలక్ష్మి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

ప్రజాభూమి పోరుమామిళ్ల:



మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేయడం జరిగింది. శనివారం మండలంలోని బాలయ్య పల్లె గ్రామానికి చెందిన కల్లూరి నరసింహారెడ్డికి 36 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బద్వేల్ నియోజకవర్గం లోని ఎంతోమందికి వైద్య నిత్య రిలీఫ్ ఫండ్ చాలావరకు సద్వినియోగ పడిందని అర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాశినాయన మండలం తెలుగుదేశం నాయకులు బసిరెడ్డి రవీంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, జయరామిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన బీజేపీ నాయకులు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



బద్వేల్ – నెల్లూరు 4 లేన్ల కారిడార్ నిర్మాణానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడి సారథ్యంలోని కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని తెలియజేయు చున్నందుకు బద్వేల్ నియోజకవర్గ వాసిగా చాలా గర్వంగా భావిస్తూ నరేంద్రమోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి పోరుమామిళ్ల భారతీయ జనతా పార్టీ తరుపున హృదయపూర్వక ధన్యవాదములు మరియు కృతజ్ఞతలు తెలియజేచారు. ఇందులో బీజేపీ మండల అధ్యక్షుడు నాగేంద్ర , అసెంబ్లీ కో కన్వీనర్ పందరి , రాష్ట ఓబీసీ మోర్చా నాయకుడు రమణాచారి , జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి , వంకదారి జయరాం పాల్గొన్నారు .ఈ కారిడార్ నేషనల్ హైవే -67 పై డిజైన్ బిల్డ్ ఫైనాన్స్ ఆపరేటర్ ట్రాన్సఫర్ డిబిఎఫ్ఓటి పద్ధతిలో 3653.10 కోట్ల వ్యయం తో సుమారు 108.134 కి.మీ జాతీయ రహదారి ని నిర్మించనున్నారు. ఈ రహదారి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కి మరియు యువతకు ఉపాధి కల్పన, వ్యాపార రవాణా కొరకు మరియు అనేక అవకాశాలను కల్పిస్తుందని భావిస్తున్నామని తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేలు ఇంచార్జీ యువనేత రితీష్ రెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మరియు బద్వేల్ యువనేత రితీష్ రెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేయడం జరిగింది. శనివారం పోరు మామిళ్లకు చెందిన సుంకేసుల సుభద్రకి 45 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా విజయమ్మ మరియు రితీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బద్వేల్ నియోజకవర్గం లోని ఎంతోమందికి వైద్య నిత్య రిలీఫ్ ఫండ్ చాలావరకు సద్వినియోగ పడిందని అర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండలం తెలుగుదేశం నాయకులు రంగసముద్రం ఎంపీటీసీ కలవకూరి రమణ, కలవకూరి రమేష్, చెరుకూరి కేశవ, కలవకూరి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కడప రిమ్స్ సూపర్ డెంట్ కు సన్మానం

ప్రజాభూమి ఒంటిమిట్ట:



పదవీ విరమణ చేస్తున్న కడప రిమ్స్ సూపండంట్ జి. వి. రమాదేవి ని శనివారం ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీమైనార్టీ నాయకుడు ఎస్. గఫార్ రహిమాన్ శాలువా పూల మాలతో సన్మానించారు ఈ సందర్భంగా గఫార్ మాట్లాడుతూ ఆమె ఆయురా రోగ్యాలతో సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఎస్ సి. సెల్ సభ్యులు బి. రవిశంకర్, యం. వెంకటయ్య, బి. గోవిందు యం. పెద్దసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కు ఛాతి నొప్పి

### ఆసుపత్రికి తరలించిన జైలు అధికారులు


ప్రజాభూమి, పులివెందుల



మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కు ఛాతి నొప్పి రావడంతో జైలు అధికారులు కడప రిమ్స్ కు తరలించినట్లు సమాచారం. తెలుగుదేశం పార్టీ తోరణాలు, జెండాలు తొలగించిన కేసులో చైర్మన్ వరప్రసాద్ తో పాటు మరో 15 మంది పై పోలీసులు కేసు నమోదు చేసి కోర్టు ముందు హాజరు పరచగా కోర్టు 14 రోజులు పాటు రిమాండ్ విధించిన విషయం విధితమే. అయితే శనివారం వరప్రసాద్ కు ఉన్నట్లుండి చాతి నొప్పి రావడంతో ఊపిరి పీల్చుకోలే క ఇబ్బందులు పడుతున్న విషయం గమనించిన జైలు అధికారులు వరప్రసాద్ ను చికిత్స నిమిత్తం పులివెందుల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.వరప్రసాద్ ను పరీక్షించిన వైద్యులు కడప రిమ్స్ కు రెఫర్ చేయడంతో రిమ్స్ లో ఐసియు లో చికిత్స పొందుతున్నట్లు సమాచారం.

## నేటి నుంచి ఉచిత యోగా శిక్షణ తరగతులు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో నేటి నుంచి ఉచిత యోగ శిక్షణా తరగతులు నిర్వహి స్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాముడు ఒక ప్రకటనలో తెలియజేశారు. యోగాంధ్ర 11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవంలో భాగంగా జూన్ 1 వ తేదీ నుండి 21 వ తేదీ వరకు మున్సిపల్ కార్యాలయం ఆవరణలో వెంకటరామి రెడ్డియోగా గురువు చే ఉచితముగా యోగా శిక్షణా తరగతు లు ప్రతిరోజు సాయంత్రం 04.00 గంటల నుండి 05.00 గంటల వరకు నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. కావున ఆసక్తిగల ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగము చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9866556 183,9866470312 ,7799840842,6302118863,యోగా గురువు 9441011085 మొబైల్ నెంబర్ లకు ఫోన్ చేసి సంప్రదించాలని ఆయన కోరారు.

## పులివెందుల అంటే కూటమి ప్రభుత్వానికి ఎందుకు అంత నిర్లక్ష్యం :రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల రెడ్డి

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందులలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోట్ల రూపాయలు వెచ్చించి పలు అభివృద్ధి కార్యక్రమా పనులను నిర్వహించారని అందులో 95% పనులు పూర్తయి ఐదు శాతం పనులు అసంపూర్తిగా ఉన్నాయని వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామలారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోట్ల రూపాయలతో వెచ్చించిన క్రికెట్ స్టేడియం, హాకీస్టేడియం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అరటికాయల శీతల గిడ్డంగిని ఆమె శనివారం వైకాపా నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పులివెందుల అభివృద్ధి ధ్యేయంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోట్ల రూపాయలు వెచ్చించి పులివెందుల అభివృద్ధి చేశారని అందులో 95 శాతం పనులు పూర్తయ్యాయని ఐదు శాతం పనులు అలాగే నిలబడిపోయాయని ఆమె అన్నారు. ఐదు శాతం పనులను పూర్తిచేసేందుకు కూటమి ప్రభుత్వానికి సంవత్సరం అవుతున్నా కూడా ఆ పనులు చేయించాలన్న కనికరం కూడా లేకుండా పోయిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు పులివెందులపై చిన్న చూపే అన్నారు. జగనన్న ఎన్నో అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టాలన్నారు అందులో నాకు నచ్చిన పథకం నాడు నేడు అన్నారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని పైకి వచ్చిన దానిని అన్నారు. 5శాతం పనులను కూటమి ప్రభుత్వం విస్మరించడం చాలా బాధాకరమన్నారు. పెండింగ్లో ఉన్న ఐదు శాతం పనులను కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చి పూర్తి చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు చంద్రమౌళి, పద్మనాభరెడ్డి, రవి, మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్లు లక్ష్మీ ప్రసన్న, లక్ష్మీ భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల సబ్ జైలు ను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జ్ బాబా ఫక్రుద్దీన్

ప్రజాభూమి, పులివెందుల





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు చైర్మన్ కమ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ కడప డాక్టర్ సి యామిని వారి సూచన ల మేరకు సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,కడప ఎస్.బాబా ఫక్రు ద్దీన్ పులివెందుల సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ ను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా రిజిస్టర్లను పరిశీలించి , లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు,జైలు లోపల ఖైదీల హక్కులు,ఉచిత న్యాయ సహాయము,లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము,ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను,ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు,ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు,అనంతరం జైలు పరిసరాలను,రిజిస్టర్ లను పరిశీలించి తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది.ఏవైనా సమస్య లుంటే పులివెందుల మండల న్యాయ సేవా సమితి ని , జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమములో పులివెందుల సబ్ జైలు సూపర్డెంట్,ప్యానల్ న్యాయవాదులు, ఖైదీలు పాల్గొన్నారు.

## కోలా ప్రసాద్ కు డాక్టర్ రేట్

ప్రజాభూమి పులివెందుల టౌన్




పులివెందుల పట్టణానికి చెందిన దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు కోలా ప్రసాద్ కు శనివారం భూషణ్ క్రిస్టియన్ యూనివర్సిటీ ఫారెన్ స్టడీస్ కొరియా, ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ డాక్టరేట్ ప్రధానం చేశారు. అలాగే ఎక్సలెన్సీ వారు డాక్టరేట్ అవార్డ్ , ప్రెస్టేజ్ టైటిల్స్ లండన్ వారు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఈ డాక్టరేట్ రావడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. సేవా కార్యక్రమాలు మరెన్నో చేస్తానని, ఇలాంటి డాక్టరేట్ మరెన్నో అందుకు ఉంటానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్న కూటమి పాలన

## రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ అరాచకాలు శృతిమిం చిపోతున్నాయని, గత 11నెలలుగా ఒక వ్యక్తిని, రెడ్డి సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వ పాలన రోజు రోజుకి వాళ్ళు చేసే అరాచ కాలు రాష్ట్రంలో సాధారణ ప్రజానీకానికి చాలా ఇబ్బందుల గురి చేస్తున్నాయని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి తీవ్రంగా ఖండించారు. శనివారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన మంత్రివర్గం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన సచివాలయ ఉద్యోగులు,కలెక్ట ర్లు,ఎస్పీలు, ఐఏఎస్ లు, ఐపీఎస్ లు వారికి వృత్తిపరంగా వచ్చే ప్రమోషన్లను ఆపుతూ వాళ్లకు పోస్టింగ్ ఇవ్వకుండా ప్రమోషన్ లేకుండా ఇబ్బంది పెడుతూ వస్తున్నారన్నారు.ఇంకా ఏదైనా విషయం లో వాళ్ళ ఉద్యోగాలను కూడా తీసేస్తూ కొన్ని ఇబ్బంది పెట్టడం జరుగుతోందన్నారు. గ్రామాల్లో, మండలాల్లో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వైఎస్ఆర్సిపి పార్టీకి అనుకూలంగా పనిచేసిన వ్యాపారవేత్తలు, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకు నే గ్రామీణ ప్రజలను కూడా విడిచిపెట్టడంలేదని, విషయాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నా రు. ఈ విధంగా చేస్తున్న కూటమి ప్రభుత్వం గత మూడు రోజుల కింద జరిగిన మహానాడుకు సంబంధించి ప్రజలను తరలించినందుకు, వాళ్ళు చెప్పిన పనులను చేయనందుకు అనంతపురం జిల్లా సచివాలయంలో పనిచేసే చిన్న ఉద్యోగిని పరుష పదజాలంతో ఫోన్ చేసి బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ, వాటి విషయంలో ఎవరైనా ప్రజలు కానీ, ఉద్యోగులు కానీ వెళ్లి పోలీస్ స్టేషన్లో కేసు పెట్టే ప్రయత్నం చేస్తే వాళ్ళని సంబంధిత చంద్రబాబు మంత్రివర్గ సమాచార్యులు కేసులో పెట్టకుండా ఎవరైతే కేసు పెట్టడానికి పోయిన వారి మీదనే కేసులను తిరగతోడుస్తున్నా రన్నారు. రాష్ట్రంలో ఎటువంటి ఏ రోజుల్లో కూడా లేని సెక్షన్ఉపయోగిస్తూ నెలల తరబడి జైళ్లలో ఉంచుతూ వాళ్ళ కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్రం లో ప్రభుత్వం ఏర్పడకముందు మీరు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు, దానితోపాటు హామీలలో ప్రతి ఒక్కటి ఎగ్గొట్టి వాటి మీద ఎవరైనా ప్రశ్నిస్తే అనేక కేసులు బూతు పురాణాలు మాట్లాడుతు న్నారన్నారు. ఇదే విధంగా అన్ని రకాలుగా టార్గెట్ చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి రెడ్డి కమ్యూనిటీ సొసైటీ తరఫున రెడ్డి సభ్యులందరూ కూడా ఏకమై మీకు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఇలాంటి చర్యలు భవిష్యత్తులో తీసుకోవడంవల్ల మీరు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. మీకు ఎటువంటి న్యాయం, నిబద్ధత ఉంటే నిన్న అనంతపూర్ సచివాలయం లో పనిచేసే ఉద్యోగం పైన అనేక బూతు మాటల తో మాట్లాడిన రాజేష్ నాయుడు వెంటనే అరెస్ట్ చేసి అశ్వర్థ రెడ్డికి న్యాయం చేయాలన్నారు.

## వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ఐ టీ వింగ్ వైస్ ప్రెసిడెంట్ గా ఎద్దుల జనార్ధన్ రెడ్డి


ప్రజాభూమి ,వేముల



వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఐటీ వింగ్ వైస్ ప్రెసిడెంట్ గా వేముల మండలం చింతల జుటూరు గ్రామం కి చెందిన ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల జనార్ధన్ రెడ్డి నీ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఐటీ వింగ్ వైస్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఐటీ వింగ్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నిక అయినటువంటి ఎద్దుల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ నాకు ఇంతటి అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి,అలాగే కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి,సునీల్ పోసింరెడ్డి కి రుణపడి ఉంటాను అని, అలాగే నా పదవికి సహకరించిన పులివెందుల, వేముల వైఎస్ఆర్సీపీ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు.నాపై నమ్మకం తో ఇంతటి పదవి ఇచ్చిన పార్టీ పెద్దలకు రుణపడి ఉంటాను అని,పార్టీ బలోపేతం కోసం అహర్నిషలు కష్టపడి పని చేస్తాను అని,2029 లో వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తాననీ,2029 లో రాష్ట్రం లో వైఎస్ఆర్సీపీ జెండాను ఎగురవేసి మా నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నీ మరోసారి ముఖ్యమంత్రి నీ చేసుకుంటాం అని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ఐ టీ వింగ్ వైస్ ప్రెసిడెంట్ ఎద్దుల జనార్దన్ రెడ్డి తెలిపారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)



సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు ప్రత్యేక అలంకారాలు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్యుల ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయా స్తమాన స్వామివారికి పంచామృత అభిషేకం ఆంజనేయ స్వామి సహస్రనామార్చన తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడు తూ ఎంతో ప్రతిష్ట గాంచిన పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తులు ఎంతో నమ్మకముతో భక్తి శ్రద్ధలతో పూజ నిర్వహించి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, విశేష పూజలు ప్రత్యేక నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందడం జరుగుతుందని తెలియజే శారు. అనంతరం ఆలయ నిర్వహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు .ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సు ను ఢీకొన్న ద్విచక్ర వాహనం

### ఒకరికి తీవ్ర గాయాలు, ఒకరి పరిస్థితి విషమం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ద్విచక్ర వాహనం ఆర్టీసి బస్సును ఢీకొనడంతో ఇరువురికి గాయాలైన ఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికుల పని నిమి త్తం పులివెందులకు వస్తుండగా, జయమ్మ కాలనీ చెందిన హుస్సేన్ పీరా అనే వృద్ధుడు పట్టణంలోకి వస్తా అని హరిని లిఫ్ట్ అడిగి ద్విచక్ర వాహనం ఎక్కాడు అయితే ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోకి రాగానే బస్టాండ్ లోపలికి వెళుతున్న ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో ఇరువురికి తీవ్ర గాయాల య్యాయి. ఈ ప్రమాదంలో హరికి తలకు తీవ్ర గాయాలు కాగా, హుస్సేన్ పీరా కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. హరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కడప ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. హుస్సేన్ పీరా తలకు చేతులకు గాయాలు కావడంతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు ఈ విషయమై ఇంకా తమకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని పోలీసులు తెలిపారు.

## ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుని కలిసిన డాక్టర్ ఏలూరి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఉప సభాపతి శ్రీ కనుమూరి రఘురామకృష్ణ రాజుని శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బీజేపీ రాష్ట్ర నాయకులు డా. ఏలూరి రామచంద్రారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ముఖ్యంగా ప్రకాశం జిల్లా వెనుకబాటుతనంపై విస్తృతంగా చర్చించారని సమాచారం.. ప్రకాశం జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయాల్సి అవసరం ఉందని.. దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని డిప్యూటీ స్పీకర్‌కు వివరించారు.. సానుకూలంగా స్పందించిన రఘురామకృష్ణరాజు గారు, అవసరమైన మేర ప్రకాశం జిల్లా అభివృద్ధికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, విలువైన సమయాన్ని కేటాయించిన ఉప సభాపతి రఘురామకృష్ణరాజుకి డా. ఏలూరి రామచంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయండి

### కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ పిలుపు

ప్రజాభూమి మార్కాపురం.



మార్కాపురం పట్టణంలోని దోర్నాల బస్టాండ్ లో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ మాట్లాడుతూ సోమవారం జరుగు.జిల్లా కార్యవర్గ సమావేశం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి,కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి సన్నారెడ్డి సురేష్ రెడ్డి పాల్గొనున్నారు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంకిసాన్ మోర్చా మండల కమిటీలు మరియు గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం స్థానిక రైతు సమస్యలపై దృష్టి సారించడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు శాసనాల సరోజిని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు మాజీ నియోజకవర్గ ఇన్చార్జ్ చిన్నయ్య పట్టణ కన్వీనర్ గోళ్ళ సతీష్ కుమార్ పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన ఉద్యానవన శాస్త్రం విద్యార్థులు

ప్రజా భూమి, తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలం వేమూరు గ్రామంలోని అయ్యప్ప నాయుడు రైతు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను ఉద్యానవన శాస్త్రం విద్యార్థులు సందర్శించారు. డాక్టర్ వైయస్సార్ ఉద్యానవన విశ్వ విద్యాలయం అనంతరాజుపేట లో బీఎస్సీ ఉద్యాన శాఖ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు గ్రామీణ ఉద్యాన కృషి అవగాహన మరియు అనుభవం కార్యక్రమంలో భాగంగా సినీ నిమ్మ పరిశోధన స్థానం తిరుపతి కేంద్రం పర్యటనలో భాగంగా సోమవారం వేమూరు గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ రైతు అయ్యప్పనాయుడు వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి పలు విషయాలను తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే జీవామృతం, ఘనజీవామృతం, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, పంచగవ్య పలు కషాయాల గురించి క్షుణ్ణంగా రైతు విద్యార్థులకు తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయంలో పండించే పంటలు ముఖ్యంగా ఉద్యాన వన పంటలు ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో చేస్తే పెట్టుబడి తగ్గుతుందని ఆదాయం పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ మధుమతి, డాక్టర్ తనుజ డాక్టర్ కవిత , ఉద్యాన శాఖ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## జూన్ 2 నుండి ఎస్వీ సంగీత, నృత్య కళాశాల, నాదస్వర పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం..!

ప్రజాభూమి, చంద్రగిరి:

తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల, ఎస్వీ నాదస్వరం, డోలు పాఠశాలలో 2025-26వ విద్యా సంవత్సరానికి పలు కోర్సుల్లో ప్రవేశానికి అర్హులైన విద్యార్థుల నుంచి జూన్ 02వ తేదీ నుండి దరఖాస్తులుఆహ్వానిస్తున్నారు.కళాశాలలో గాత్రం, వీణ, వేణువు, వయోలిన్, నాదస్వరం, డోలు, భరతనాట్యం, కూచిపూడి, నృత్యం, హరికథ, మృదంగం, ఘటం విభాగాల్లో ఫుల్‌టైమ్, విశారద(డిప్లొమా), ప్రవీణ(అడ్వాన్స్డ్ డిప్లొమా) కోర్సులు ఉన్నాయి. ఎస్వీ నాదస్వరం, డోలు పాఠశాలలో ఫుల్‌టైమ్ సర్టిఫికెట్, డిప్లొమా కోర్సులు ఉన్నాయి. జూన్ 27వతేదీనుండితరగతులు ప్రారంభమవుతాయి. ఇతర ప్రాంతాల విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించడం జరుగుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు కళాశాల కార్యాలయ పనివేళల్లో ఈవో, టిటిడి పేరుతో రూ.50/- డిడి తీసి దరఖాస్తు పొందొచ్చు. రెగ్యులర్ కోర్సులకు 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. సాయంత్రం కోర్సులకు 5వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.ఇతర వివరాలకు కళాశాల కార్యాలయ పనివేళల్లో 9440793205, 9848374408 నంబర్లలో సంప్రదించగలరు.

## పౌర హక్కుల పై అవగాహన కార్యక్రమం

ప్రజా భూమి, రామచంద్రపురం

భారతదేశంలో ప్రతి నెల చివరి రోజు జిల్లా కేంద్రాలలో, మండల స్థాయిలో, గ్రామస్థాయిలో సివిల్స్ రైట్స్ డే నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో భాగంగా రామచంద్రాపురం మండలం సి కె పల్లి పంచాయతీ చిట్టతూరు హరిజనవాడలో శనివారం మండల తహసిల్దార్ వెంకటరమణ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల పై అవగాహన, సమాజంలో అందరికీ సమానం హక్కు, వాక్ హక్కు, ఆలోచన స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛ, మత స్వేచ్ఛ మరియు కదలిక వంటి హక్కుల గురించి తెలియజేశారు. కులం పేరుతో దూషణలు, తక్కువ స్థాయి వారీగా చూడడం ఇలాంటి విషయాలలో చట్టాలు కఠినంగా ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా దళితవాడలలో సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. హరిజవాడ గ్రామస్తులు ముఖ్యంగా త్రాగునీటి సమస్య, వీధి దీపాలు, ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, భూ సమస్యల గురించి తెలియపరిచారు. ప్రతి ఒక్కరి సమస్యని ఆయా శాఖల అధికారులతో చర్చించి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని తెలియజేశారు. మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా మీరు స్వేచ్ఛగా తెలియపరిచే హక్కు మీకు ఉందని ఎలాంటి భయాలు చోటు లేకుండా తెలియపరచాలని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వాలు మీకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, ప్రతి ఒక పిల్లవాడు చదువుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లక్ష్మీపతి, అంగన్వాడి సూపర్వైజర్ రేవతి, వీఆర్వో వెంకటరమణ, అంగన్వాడీ కార్యకర్తలు,వీఆర్ఏ బాల, అన్ని శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు






## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి, రామచంద్రాపురం

జూన్1వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ను అవ్వ, తాత, వికలాంగులకు ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రాపురం మండలం పరిధిలోని సి.రామాపురం పంచాయతీలోని దళితవాడలో అధికారులు,కూటమి పార్టీ మండల నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 1వ తేదీన వృద్ధులు, వికలాంగులు, వితంతువులు కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ చేస్తున్న కూటమి ప్రభుత్వం.1వ తేదీ ఆదివారం కావడంతో మే 31వ తేదీ ఒకరోజు ముందు గానే ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.దానిలో భాగంగా శనివారం సి.రామాపురం దళితవాడలో ఎమ్మెల్యే



స్వయంగా వెళ్లి లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేసి కాలనీలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.రామచంద్రాపురం మండలంలో 100% పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. పెన్షన్ దారులు ఇంటి వద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కోరారు. ప్రజల కష్టాలను, సమస్యలు తెలిసినవారు కాబట్టే మా పెద్దాయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే తెలిపారు.కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వంఅన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిడి శోభన్ బాబు, ఎమ్మార్వో వెంకటరమణ, ఎంపీడీవో ఇందిరమ్మ, మండల అధ్యక్షులు తిరుమలరెడ్డి, నాయకులు జనార్దన్ చౌదరి, నరసింహారెడ్డి, గిరిధర్ రెడ్డి, ముని రామిరెడ్డి, ధనుంజయ రెడ్డి, ముని కృష్ణారెడ్డి, ఢిల్లీ నాథ్ రెడ్డి, చిన్న బాబు, ఉమాపతి నాయుడు, జెడి జగన్, వెంకటేష్ రెడ్డి, సునీల్ యాదవ్ ,మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, మహిళలు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ నియోజకవర్గ 4వ మహాసభ భారీ ర్యాలీ:కనిగిరి లో సిపిఐ భారీ ప్రదర్శన.

**వెలుగొండ ప్రాజెక్టుకు 4వేల కోట్లు నిధులు కేటాయించాలి.**
**పేదలకు పట్టణంలో 2, గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి 5 లక్షలుఇవ్వాలి.**
**ప్రభుత్వ భూములు భూమి లేని ప్రతి పేద కుటుంబానికి 3 ఎకరాలు పంచాలి సిపిఐ డిమాండ్.**

ప్రజా భూమి ప్రతినిధి,కనిగిరి:

సిపిఐ పార్టీ నియోజక వర్గం 4వ మహాసభను శనివారం స్థానిక ఒంగోలు బస్టాండ్ లోని షాదిఖానా లో నిర్వహించడం జరిగింది. పులి వెంకటరెడ్డి పార్క్ వద్ద నుంచి వైయస్సార్ రోడ్, ఎమ్మెస్సార్ రోడ్ బొడ్డిచావిడి మీదుగా ఒంగోలు బస్టాండ్ లోని షాదీ ఖానా వరకు సిపిఐ పార్టీ జెండాలు చేతపట్టి నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ ప్రదర్శనను నిర్వహించారు. అనంతరం షాది ఖానా వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు ఎర్ర జెండాను ఎగరవేయడం జరిగింది. వజ్రాల సుబ్బారావు, గులాం హుస్సేన్, జయంపు పవిత్ర అధ్యక్షతన నిర్వహించిన ఈ మహాసభకు సిపిఐ జిల్లా కార్యదర్శి యంఎల్ నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ పేదల పక్షాన నిలిచి కార్మిక, కర్షక, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశాన్ని అప్పుల పాలు చేశాయన్నారు. అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ సంస్థలకు నేటి పాలకులు దేశాన్ని తాకట్టు పెట్టారన్నారు. రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ పేరుతో కనిగిరి ప్రాంతంలో 4 ఎకరాల భూమిని అంబానీ సంస్థలకు ప్రభుత్వం కట్టపెట్టిందన్నారు. పేదలకు పట్టణంలో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు పేదలకు




ఇవ్వాలన్నారు. ప్రభుత్వ భూములను భూమిలేని ప్రతి పేద కుటుంబానికి 3 ఎకరాలు చొప్పున భూమిని పంచాలని సిపిఐ పార్టీ తరపున డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికలముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పేదలను మోసం చేసిందని ఆయన అన్నారు. 2వ తారీఖున పేదలకు ఇళ్ల స్థలాలు కల్పించాలని ఆర్డీవో ఆఫీస్ వద్ద చేసే ధర్నా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి అయితే వెనుకబడిన ప్రాంతమైన ప్రకాశం జిల్లా వాసులకు త్రాగు, సాగునీరు పుష్కలంగా అందుతాయి అన్నారు.అనంతరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలని మోసం చేస్తున్నాయని పేదల ఓట్లతో అధికారంలోకి వచ్చి వారిని అణగదొక్కే ప్రయత్నాలు నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. పేదలకు అవసరమైన ఇళ్ల స్థలాలు ప్రభుత్వం వెంటనే అర్హులైన పేదలకు కేటాయించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సిపిఐ పార్టీ పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో అలాగే కార్మిక శ్రామిక వర్గాల దరపున అనేక పోరాటాలు చేయడంలో సిపిఐ పార్టీ 100 సంవత్సరాలుగా పోరాడుతుందన్నారు.



ఎఐటియుసి ఆధ్వర్యంలో కార్మిక సంఘాల తరుపున అనేక ఉద్యమాల్లో పాల్గొని వారికి న్యాయం చేకూరే విధంగా సిపిఐ పార్టీ కృషి చేసిందన్నారు. మహిళలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, కార్మిక, శ్రామిక, కర్షక వర్గాలకు అండగా సిపిఐ పార్టీ పోరాడుతుందన్నారు. త్రిబుల్ ఐటీ, నిమ్జ్ వంటి వాటిని కనిగిరి ప్రాంతంలో స్థాపించడం వల్ల నిరుద్యోగులకు, విద్యార్థులకు అనేక అవకాశాలు చేకూరుతాయని అన్నారు. సిపిఐ పార్టీ తరుపున విద్యార్థి, యువజన సంఘాలు, రైతు, మహిళా, ట్రేడ్ యూనియన్ సంఘాలు పేదల పక్షాన పోరాడుతున్నాయన్నారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు మాట్లాడుతూ 100 సంవత్సరాల సిపిఐ పార్టీ చరిత్రలో పేదల పక్షాన అనేక ఉద్యమాలు చేసిందన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను ఖండిస్తూ సిపిఐ పార్టీ ముందుకు సాగుతుందన్నారు. పట్టణ ప్రాంతంలో 2 సెంట్లు గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్లు ఇళ్ల స్థలాలు నిరుపేదలకు ఇవ్వాలని జూన్ 2న స్థానిక ఆర్డీవో ఆఫీసు ఎదుట ధర్నా నిర్వహించడం జరుగు తుందని ఈ ధర్నాలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రజా సంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకులు బారీగా అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ఏపీఆర్జేసీ ముస్లిం మైనారిటీ స్కూలు మంజూరు కోరుతూ ఎమ్మెల్యే కందులను కలసిన మైనారిటీ ప్రతినిధి బృందం

ప్రజాభూమి,మార్కాపురం

మార్కాపురం.ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాలలో పూర్తిగా వెనుకబడిన పశ్చిమ ప్రాంత కేంద్రమైన మార్కాపురంలో మైనారిటీ విద్యారంగ అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్ (ఏపీఆర్జేసీ) మంజూరు చేయించాలని కోరుతూ పట్టణ టిడిపి మైనారిటీ వర్గానికి చెందిన ప్రతినిధి బృందం శనివారం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ని వారి కార్యాలయంలో కలవడం జరిగింది. ఏపీ ఆర్ జె సి స్కూల్ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఉందని ఒక్క మన ప్రకాశం జిల్లాలో నేటి వరకు ఏర్పాటు చేయలేదని, కావున ఆ స్కూలు మార్కాపురం పట్టణంలో ఏర్పాటు చేయాలని మైనారిటీ ప్రతినిధి బృందం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి వివరించడం జరిగింది. ఆర్థిక స్తోమత లేక చాల మంది మైనారిటీ వర్గానికి చెందిన పిల్లలు ప్రాథమిక విద్యకుసైతందూరమవుతున్నారని, దీంతో వారి



భవిష్యత్ అగమ్యగోచరంగా తయారైందని ప్రతినిధి బృందం ఆందోళన వ్యక్తం చేసింది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ స్కూలు పశ్చిమ ప్రాంతానికి ఎంతో అవసరమని ప్రతినిధి బృందం ఎమ్మెల్యే కు వివరించడం జరిగింది.మైనారిటీ ప్రతినిధి బృందం చేసిన విజ్ఞప్తికి స్పందించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ స్కూల్ ఏర్పాటు ప్రాధాన్యత గురించి సంబంధిత శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ని కలసి స్కూల్ అవశ్యత గురించి వివరించిన ప్రతినిధి బృందంలో పట్టణ టిడిపి అధ్యక్షులు పఠాన్ ఇబ్రహీం, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు డాక్టర్ ఎస్ కె. మౌలాలి,పార్టీ మైనారిటీ నాయకులు పఠాన్ హుస్సేన్ ఖాన్,ఎస్ కె షేక్షావలి,పెద్ద మసీదు ముత్త వల్లి మీర్జా సఫ్దర్ ఆలీ బెగ్ తదితరులు వున్నారు.


స్కూల్ ఏర్పాటు చేయాలని కోరిన వెంటనే స్పందించి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తో మాట్లాడి మంజూరుకు కృషి చేస్తానని గట్టి హామీ ఇచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి టిడిపి మైనారిటీ ప్రతినిధి బృందం కృతజ్ఞతలు తెలిపింది

## పర్యావరణ దినోత్సవం రోజు 5లక్షల నాటాలి: మొక్కల పెంపకం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి :

### జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

ప్రజాభూమి,తిరుపతి

జూన్ 5 వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 5 లక్షల మొక్కలు నాటేలా మెగా కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు సమన్వయం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.శనివారం స్థానిక కలెక్టరేట్ కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కల పెంపకం పై జిల్లా అటవీశాఖ అధికారి వివేక్, డ్వామా పి డి శ్రీనివాస ప్రసాద్, డి పి ఓ సుశీలదేవి సంబంధిత అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మిషన్ హరితాంధ్రప్రదేశ్ వనం మనం కార్యక్రమంలో భాగంగా జూన్ 5 వ తేదీన నిర్వహించనున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణం లో మొక్కలు నాటే మెగా కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ఈ సంవత్సరం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం ప్రపంచీకరణ అనే థీమ్ తో ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని



తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమానికి ముందుగా జిల్లాలోని అన్ని మండలాలు మున్సిపాలిటీ పరిధిలో మొక్కలు నాటేందుకు గుంతలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. చెట్ల పెంపకం పర్యావరణ పరిరక్షణకు చాలా అవసరమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అని తెలిపారు. కావున నాటే ప్రతి మొక్క బ్రతికేలా చూసుకోవాని తెలిపారు. అటవీశాఖ అధికారులు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం మరియు ఇతర కార్యకలాపాలను సిద్ధం చేసుకొని లక్ష్యానికి అనుగుణంగా మొక్కలను నాటేలా చూడాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వ భూములలో రోడ్లకు ఇరు వైపుల మొక్కలు నాటడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఏపీడీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తమ పరిధిలో ఉన్న మండల గ్రామస్థాయిలో వివిధ రకాల మొక్కల పంపిణీకి సంబంధించిన సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. తోటల పెంపకంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.

ఈ కార్యక్రమానికి సంబంధించి ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు అధికారులు సమన్వయం చూసుకోవాలని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గం సంబంధించి చిన్న గొట్టికల్లు , ఎర్ర వారి పాలెం మండలంలో ఏనుగుల సంచారం ఎక్కువగా ఉంటుందని, అక్కడ నిమ్మకాయల తోటల పెంపకం ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగం కావచ్చు అని పిలుపునిచ్చారు

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677